




# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 05-10-2021 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 21 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## రాష్ట్రంలో ప్రతి మహిళ సెల్‌ఫోన్లో 'దిశ' యాప్ ఉండాలి

### 'దిశ' చట్టం ప్రగతి పై సీఎం సమీక్ష ...



తాడేపల్లి: రాష్ట్రంలో శాంతి భద్రతలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో సోమవారం సమీక్ష చేపట్టారు. 'దిశ' అమలు, మహిళలు, చిన్నారులపై నేరాల విచారణకు సంబంధించి ప్రత్యేక కోర్టులు, రాష్ట్రంలో నేరాల నిరోధం తీసుకుంటున్న చర్యలు, పోలీసు బలగాల బలోపేతం, మాదకద్రవ్యాల నిరోధం... తదితర అంశాలపై సీఎం జగన్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాలు..

**'దిశ' చట్టం ప్రగతిపైనా సీఎం సమీక్ష..**

రాష్ట్రంలో 'దిశ' అమలుపై సీఎం జగన్ సమీక్షించారు. ఇప్పటివరకూ 74,13,562 'దిశ' యాప్‌ను డౌన్‌లోడ్స్ చేశారని వెల్లడించిన పోలీసు అధికారులు. దిశ యాప్ ద్వారా 5,238 మందికి సహాయం. దిశ యాప్ ద్వారా రిజిస్టర్ చేసిన ఎఫ్ఐఆర్‌లు 2021లో 684. నేరాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను మ్యాపింగ్ చేశామన్న పోలీసులు. వచ్చిన ఫిర్యాదులపై పరిష్కారం ఎంతవరకూ వచ్చిందన్నదానిపై నిరంతరం మెసేజ్‌లు పంపిస్తున్నామన్న పోలీసులు. దిశ పోలీస్‌స్టేషన్లు అన్నింటికీ కూడా ఐఎస్ఓ సర్టిఫికేషన్ వచ్చిందన్న పోలీసు అధికారులు.మహిళలపై నేరాలకు సంబంధించి 2017లో ఇన్వెస్టిగేషన్‌కు 189 రోజులు పడితే 2021లో కేవలం 42 రోజుల్లో ఛార్జిషీట్ దాఖలు చేస్తున్నామన్న పోలీసులు. జీరో ఎఫ్ఐఆర్‌లను కూడా నమోదు చేస్తున్నామన్న పోలీసులు. ఫోరెన్సిక్ సదుపాయాలను ప్రభుత్వం పెంచడం వల్ల కేసుల దర్యాప్తు, ఛార్జిషీటులో వేగం పెరిగిందన్న పోలీసులు. గతంలో డీఎన్ఏ రిపోర్టుకోసం ఏడాదిపాటు వేచి చూడాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు 2రోజుల్లో నివేదిక వస్తుందన్న పోలీసులు.

సంబంధిత కేసుల్లో 7 రోజుల్లో ఛార్జిషీటు వేయగలుగుతున్నామన్న పోలీసులు.

**ప్రతి మహిళ సెల్‌ఫోన్లో 'దిశ' యాప్**

ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. ""దిశ' చాలా సమర్థవంతంగా అమలు చేయాలి. రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళ ఫోన్లో దిశ యాప్ ఉండాలి. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు 'దిశ'పై ప్రత్యేక దృష్టిపెట్టాలి. ప్రతి మహిళా చేతిలో ఉండే ఫోన్లో 'దిశ'యాప్ డౌన్లోడ్ కావాలి. వలంటీర్లు, మహిళా పోలీసుల సహాయాన్ని తీసుకోవాలి. 'దిశ'యాప్‌పై విస్తృత ప్రచారం నిర్వహించాలి. 'దిశ'యాప్ డౌన్లోడ్, వినియోగించే విధానంపై ప్రచారం నిర్వహించాలి'' అని సూచించారు.

'దిశ' బిల్లు ఆమోదం ఏ దశలో ఉందో అధికారులు సీఎం జగన్‌కి వివరాలు అందించారు. శాసనసభలో బిల్లును ఆమోదించి ఇన్ని రోజులైన తర్వాత కూడా పెండింగ్‌లో ఉండడం సరికాదని సీఎం జగన్ అభిప్రాయపడ్డారు. వెంటనే దీనికి సంబంధించిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యేక కోర్టుల ఏర్పాటుపై సీఎం సమీక్ష సమీక్ష నిర్వహించారు. పోక్సో కేసుల విచారణకు ప్రస్తుతం 10 కోర్టులు ఆపరేషన్‌లో ఉన్నాయని.. డిసెంబర్ నాటికి మొత్తం 16 కోర్టులు అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు.


మహిళలపై నేరాలకు సంబంధించిన 12 కోర్టులు

తరువాయి 2లో..

### రూ.800 కోట్ల మేర విశాఖ స్మార్ట్ సిటీ

## అభివృద్ధి పనులు పూర్తి

- ఇకపై కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ
- 96.51% సచివాయాలు, 95.42% వలంటీర్లు పనితీరు సంతృప్తికరం
- యూపిలో రైతు నిరసనలో 8 మంది రైతులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం
- ట్విట్టర్ వేదికగా ఎంపీ (రాజ్యసభ) విజయసాయి రెడ్డి



విశాఖపట్నం : వెయ్యి కోట్ల రూపాయలతో విశాఖ స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులు లక్ష్యం కాగా ఇప్పటికే రూ.800 కోట్ల మేర పలు అభివృద్ధి పనలు పూర్తి చేయడం జరిగిందని మిగిలిన పనులు త్వరలో పూర్తికానున్నాయని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. మల్టీలెవెల్ పార్కింగ్, చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి ప్లాంటు, స్పోర్ట్స్ ఎరీనా వంటివి సిద్ధమయ్యాయని అన్నారు. రాష్ట్ర పాలనా రాజధాని విశాఖ అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులు నిర్వహణ ఉండేలా ముఖ్యమంత్రి చర్యలు చేపడుతున్నారని ఈ మేరకు ఎయిమ్స్, అపోలో తదితర వైద్య సంస్థలకు చెందిన కార్పొరేట్ ఆసుపత్రుల్లో నిర్వహణ విధానాలకు ఇప్పటికే అధికారు లు అధ్యయనం చేసారని పేర్కొ న్నారు. ప్రభుత్వా సుపత్రుల్లో బెడ్లు, బాత్ రూంలు, ఆహారం, పరికరాల నిర్వహణ ఇకపై అత్యత్తమంగా ఉంటుం దని అన్నారు. 96.51% గ్రామ, వార్డు సచివాలయాల పనితీరు సంతృప్తికరంగా ఉందని,3.22% సచివాయాల తీరు సాదారణంగా ఉందని కేవలం 0,27% సచివాలయాల పనితీరు మాత్రం బాగాలేదని రిపోర్టులు వెల్లడించాయని అన్నారు. 95.42% వాలంటీర్ల పనితీరు సంతృప్తికరంగా ఉందని, కేవలం 0.41% వలంటీర్లు తమ తీరు మార్చుకోవాలని రిపోర్టులు పేర్కొన్నాయని అన్నారు. ప్రజాజీవననానికి పట్టుగొమ్మల్లాంటి గ్రామ, వార్డు సచివాలయాల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ జరుగుతోందిని అన్నారు. ఉత్తరప్రదేశ్ లో నిర్వహించిన రైతుల నిరసన కార్యక్రమంలో చెలరేగిన హింసాకాండకు 8 మంది రైతులు తమ ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నానని పేర్కొన్నారు. కేంద్ర

తరువాయి 2లో..

## దర్శన టికెట్లు ఉంటేనే తిరుమలకు అనుమతి



తిరుమల: కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామివారి దర్శన టికెట్లు ఉంటేనే తిరుమలకు అనుమతిస్తామని తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) స్పష్టం చేసింది. ఈ మేరకు తితిదే ప్రకటన విడుదల చేసింది. కొవిడ్ టీకా ధ్రువపత్రం, ఆర్టీపీసీఆర్ నెగెటివ్ సర్టిఫికెట్ ఉండాలని తెలిపింది. చాలా మంది దర్శన టికెట్లు లేకుండా అలిపిరి నుంచి వెనుదిరుగుతున్నారని పేర్కొంది. ఆన్‌లైన్‌లో రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం, ఉచిత సర్వదర్శనం, వర్చువల్ సేవలు, శ్రీవాణి ట్రస్టు ద్వారా జారీ చేసే దర్శన టికెట్లు కలిగిన భక్తులకు మాత్రమే తిరుమలకు అనుమతిస్తామని తితిదే పేర్కొంది. దీంతో పాటుగా ఈ నెల 7 నుంచి 15 వరకు జరిగే శ్రీవారి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు కొవిడ్ వ్యాక్సినేషన్ ధ్రువపత్రం, లేదా 72 గంటలకు ముందు చేయించుకున్న ఆర్టీపీసీఆర్ నెగెటివ్ సర్టిఫికెట్‌ను తప్పనిసరిగా తీసుకురావాలని సూచించింది.

## వైద్యశాస్త్రంలో ఇద్దరికి నోబెల్ బహుమతి..!




స్టాక్‌హోం: ప్రపంచంలోనే అత్యున్నత పురస్కారమైన నోబెల్ బహుమతి వైద్యశాస్త్రంలో విశేష సేవలందించినందుకు ఈసారి ఇద్దరిని వరించింది. అమెరికాకు చెందిన డేవిడ్ జూలియస్, అర్డెమ్ పటాపౌటి యన్‌లు సంయుక్తంగా ఈ పురస్కారానికి ఎంపికయ్యారు. ఉష్ణ గ్రాహకాలు, శరీర స్పర్శపై వీరు చేసిన పరిశోధనలకు నోబెల్ బహుమతి ఇస్తున్నట్లు నోబెల్ జ్యూరీ వెల్లడించింది.'మానవ నాడీ వ్యవస్థలో ఉష్ణము, చలి, స్పర్శ వంటి సంకేతాలు ఎలా ప్రారంభమవు తాయనే విషయాన్ని ఈ ఇద్దరు శాస్త్రవేత్తల ఆవిష్కరణలు స్పష్టంగా వివరిం చాయి. ఈ ఆవిష్కరణలు ఎన్నో శరీరక వ్యవస్థలు, వ్యాధుల పరిస్థితులను తెలుసుకోవడంలో ఎంతో కీలకమైనవి' అని నోబెల్ జ్యూరీ అభిప్రాయపడింది. రోజువారీ జీవితంలో ఈ అనుభూతులను చాలా తేలికగా తీసుకుంటాం.. కానీ, ఉష్ణోగ్రత, పీడనాన్ని గ్రహించడానికి నరాలు ఎలా ప్రేరేపించబడతాయనే ప్రశ్నలకు తాజాగా ఈ ఇద్దరు

తరువాయి 2లో..

## ఏపీలో భారీగా తగ్గిన కరోనా కేసులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కరోనా కేసులు రికార్డు స్థాయిలో తగ్గుముఖం పడుతున్నాయి. గడిచిన 24 గంటల్లో ఏపీలో 30,515 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా 429 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. గత 24 గంటల్లో కరోనా బారినపడి నలుగురు మృత్యువాతపడ్డారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 1,029 కు చేరింది. ఒకరోజులో 1,149 మంది కోవిడ్ నుంచి కోలుకుని క్షేమంగా డిశ్చార్జ్ అవ్వగా, ఇప్పటివరకు 19,89,391 మంది ఏపీలో డిశ్చార్జ్ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ సోమవారం కరోనాపై హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ప్రస్తుతం 9,753 కరోనా కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. దీంతో రాష్ట్రంలో పాజిటివ్ కేసుల సంఖ్య 20,53,192 కు చేరింది. ఏపీలో ఇప్పటివరకు 2,84,76,467 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 20,29,231 మంది కరోనా నుంచి కోలుకున్నారు.

### రాష్ట్రం మీద పగబట్టినట్టుగా

## బాబు విష ప్రచారం



- "ఆఫ్ఘనిస్తాన్ టూ ఆంధ్రా.." దుష్ప్రచారంపై టీడీపీ, చంద్రబాబు, లోకేష్ లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- హెరిటేజ్ వాహనాల్లో ఎర్ర చందనం తరలించిన చరిత్ర ఎవరిది..?
- బాబుకు రాష్ట్రంలో ఆధార్ కార్డు అయినా ఉందా..?
- వైజాగ్ వీరప్పన్ 20 ఏళ్ళు మంత్రిగా పనిచేసి ఉత్తరాంధ్రకు ఏం చేశాడు?
- అయ్యన్నపాత్రుడి గుండె లబ్ డబ్ కు బదులు పెగ్.. అని కొట్టుకుంటుంది.
- బాబు హయాంలో 54 ప్రభుత్వరంగ సంస్థల్ని అమ్మేస్తే మాట్లాడరా..?
- విశాఖలో లక్ష ఎకరాల భూముల రికార్డులు గల్లంతై భారీ స్కాం జరిగింది టీడీపీ హయాంలో కాదా?

- అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్

వార్త 7లో

## 'స్పందన' లో వచ్చిన పిటిషన్లను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున



విశాఖపట్నం : ప్రజల నుండి స్పందనలో వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి వాటిని సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ సమావేశమందిరంలో అధికారులతో కలిసి స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు ప్రతి పిటిషన్ ను స్వయంగా పరిశీలించి సదరు సమస్యను సంతృప్తికరంగా పరిష్కరించాలన్నారు. సోమవారం స్పందనలో భాగంగా 479 పిటిషన్లు వచ్చాయని వాటన్నింటిని సంబంధిత అధికారులు పరిశీలించి సత్వర పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్లు ఎం .వేణుగోపాల రెడ్డి, పి.అరుణ్ బాబు, హౌసింగ్ జెసి కల్పనాకుమారి, అదితిసింగ్ అసిస్టెంట్ కలెక్టర్(శిక్షణ) డి.ఆర్.ఓ. శ్రీనివామూర్తి పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# మొబైల్ వేక్సినేషన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా ప్రజలకు పిలుపునిచ్చిన శ్రీకేశ్ లాఠకర్




శ్రీకాకుళం : జిల్లాలో మొబైల్ వేక్సినేషన్ వాహనాలు అందుబాటులోకి వచ్చాయని, ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరం వద్ద మొబైల్ వేక్సినేషన్ వాహనాలను జిల్లా కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేర్ ఇండియా సహకారంతో జిల్లాకు రెండు మొబైల్ వేక్సినేషన్ వాహనాలు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. ఈ వాహనాల్లో ఇద్దరు డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఇద్దరు వేక్సినేటర్లు పనిచేస్తారని తెలిపారు. టెక్కలిలో గల జిల్లా ఆసుపత్రి, సీతంపేట సామాజిక ఆరోగ్య కేంద్రం అధీనంలో ఈ రెండు వాహనాలు పనిచేస్తాయని తెలిపారు. ఈ వాహనాల ద్వారా జిల్లాలోని గిరిజన ప్రాంతాలు, హైరిస్క్ ప్రాంతాల్లో వేక్సినేషన్ పెద్దఎత్తున అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో కోవిడ్ పరీక్షలు నిర్వహించేందుకు సంచార పరీక్షా కేంద్రాలు ఏ విధంగా పనిచేసాయో అదేవిధంగా ఇవి పనిచేస్తాయని చెప్పారు. దీని ద్వారా ప్రజలకు మరింత చేరువలో వేక్సినేషన్ కార్యక్రమం అందుబాటులోకి వచ్చిందని గుర్తుచేసారు. తక్కువ వేక్సినేషన్ కవరేజ్ అయిన ప్రాంతాలలో మొబైల్ వేక్సినేషన్ కార్యక్రమం ముమ్మరంగా సాగుతుందని వివరించారు. ఇప్పటివరకు మొదటి డోసు, రెండవ డోసు తీసుకోలేని వారితో పాటు 18 ఏళ్లు దాటిన వారందరికీ కోవిడ్ వేక్సినేషన్ వేయడం జరుగుతుందని చెప్పారు. మొబైల్ వాహనాల ద్వారా అందిస్తున్న వేక్సినేషన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు,జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. కె.సి.చంద్రనాయక్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. కె.అప్పారావు, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బగాది జగన్నాథరావు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విండ్ బాల్ క్రికెట్ విజేత గ్యాంగ్ స్టార్ టీం కు అభినందనలు



గాజువాక : మహాత్మ గాంధీజీ జయంతి సందర్భంగా పెదగంట్యాడ లో గత మూడు రోజులుగా జరుగుతున్న విండ్ బాల్ క్రికెట్ పోటీలలో గెలుపొందిన గ్యాంగ్ స్టార్ టీంకి బీజేపి గాజువాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్, రాష్ట్ర కిక్ భాక్సింగ్ సంఘం గౌరవ అధ్యక్షులు కరణంరెడ్డి నరసింగరావు ఛాంపియన్ కప్ ని అందజేసి అభినందనలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోన కష్టకాలంలో వ్యాది నిరోదక శక్తిని పెంపొందించుకోవడానికి ప్రతి ఒక్కరు ప్రతి రోజు కనీసం ఒక గంట వ్యాయామం చేయాలని యువత విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో తర్ఫీదు తీసుకోవడం ద్వారా ఆరోగ్యంతో పాటు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడలలో పాల్గొని గెలుపొంది మన ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకు రావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నాయకులు గంట్యాడ గురుమూర్తి గోవిందరాజు టేకేటి పెంటయ్య కత్తి.పద్మ ,కిల్లాడి ముసలయ్య రేయి. రత్న , పరదేశి వెంకటరమణ, ములకలపల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ శాసనసభ్యులు మాజీ విఎంఆర్డీఏ చైర్మన్ స్వర్గీయ కీ.శే. ద్రోణంరాజు శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి వేడుక



గాజువాక : బి సి రోడ్డు క్యాంపస్ -2 టి ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద గొందేశి శ్రీనివాస్‌రెడ్డి( బుజ్జి ) ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు, మాజీ వి ఆర్ ఎం డి చైర్మన్ స్వర్గీయ క్రీ'' శే'' ద్రోణంరాజు శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి , గాజువాక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని శ్రీనివాస్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి, ప్రజలకు అను నిత్యం అందుబాటులో ఉంటూ తండ్రి స్వర్గీయ ద్రోణంరాజు సత్యనారాయణ ఆశయాలతో తండ్రికి తగ్గ తనయుడిగా వి ఆర్ ఎం డి చైర్మన్గా, మాజీ శాసనసభ్యులు ప్రజలకు ఎంతో సేవలందించి అతి చిన్న వయసులో ప్రజల మధ్య దూరం అవడం చాలా బాధాకరమైన విషయం అని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి గారు అన్నారు. ఈ కార్యక్రమంలో

సభాధ్యక్షులు మార్టుపూడి పరదేశి, గొందేశి మహేష్ రెడ్డి, కొయ్య భారతి, పల్లా చిన్ని తల్లి ,73 కార్పొరేటర్ భూపతి రాజు సుజాత గంట్యాడ గురుమూర్తి, గొం దేశి శ్రీనివాస్ రెడ్డి( బుజ్జి ) రెడ్డి జగన్నాథం, డివి వెంకట అప్పారావు, ధర్మల శ్రీనివాస్ రెడ్డి, దొడ్డి రమణ ,సంపంగి ఈశ్వరరావు, కాకినాడ పెంటారావు, కటిన కల్పన, ములకలపల్లి వెంకటేష్, గుజర లలిత, చిత్రాడ వెంకటరమణ, ఎనటి వెంకటరమణ, బొడ్డ గోవింద్, ప్రగాఢ వేణుబాబు, దామోదర్, దానప్పలు, ఉమా, గొం దేశి ప్రభాకర్ రెడ్డి, ధర్మపురి చక్రి, పిట్ట ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్న గాలిగోపురం ఎదురుగా ఆర్టిఫీషియల్ పచ్చదనం

సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామి గాలిగోపురం ఎదురు నడక దారి పచ్చదనం తో ఇకపై భక్తులనుఆకర్షించ నుంది అధికారులు నడకమార్గంకి ఇరువైపులా ఆర్టిఫిషల్ గ్రాస్ తో సుందరంగా తీర్చి దిద్దుతున్నారు గోపురానికి ఒకటిరెండు రోజుల్లో లైటింగ్ బోర్డు ఏర్పాటు చేస్తామని నడకమార్గంకి ఇరువైపులా అందమైన లాన్ - ఎర్రమట్టిపై లాన్ పెంచుతామని దేవస్థానం ఈ ఓ తెలిపారు.

# 5వ జోన్ లో బహిరంగ వేలం ప్రకటన

విశాఖపట్నం :- మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 5వ జోన్ పరిధిలో గల 31 నుండి 49(కొత్త వార్డు నెం. 40 నుండి 63) వార్డులకు సంబంధించి ఖాళీగా ఉన్న దుకాణాలు, రోడ్ సైడ్ మార్కెట్లు, కళ్యాణ మండపములకు తేది.11-10-2021 మరియు 12-10- 2021లలో ఉదయం 11.00 గం. లకు జోన్-5 జోనల్ కార్యాలయములలో బహిరంగ వేలంపాట నిర్వహించబడునని, ఆసక్తి గల వ్యక్తులు, సంస్థలు బహిరంగ వేలంపాటలో పాల్గొన వలసినదిగా కోరడమైనది.

వివరములకు సంబందిత పర్యవేక్షకుని జివిఎంసి ఐదవ జోనల్ కార్యాలయం పనివేళలో సంప్రదించవలసినదిగా కోరడమైనదని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

# రంగస్థల కళాకారుల కు అండగా మాతృశ్రీ



మధురవాడ : గడచిన కొంతకాలంగా కరోనాతో అతలాకుతలమైన రంగస్థల కళాకారులకు అండగా మాతృ శ్రీ సంస్థ ఎల్లప్పుడూ ఉంటుందని అధినేత పోతిన వెంకట రామారావు అన్నారు. మహా విశాఖ శిల్పారామం జాతరలో సోమవారం నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో మధురవాడ రంగస్థల కళాకారులు ఐక్య సంఘం నిర్వాహకులు మాట్లాడుతూ కరోనా ప్రభావంతో ఆదరణ కోల్పోతున్న రంగస్థల కళాకారులకు చేయూతనిస్తూ ఈనెల 5,6 తేదీలలో ఏకపాత్ర మరియు వివిధ ఘట్టాల పోటీలు నిర్వహించనున్నామని వీటిలో ఉత్తరాంధ్ర నుంచి సుమారు 300 మంది కళాకారులు పాల్గొననున్నారని, ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నాటక పోటీలు జరుగుతాయని కోవిడ్ నిబంధనలు అనుసరించి అభిమానులు హాజరై ప్రోత్సహించాలని కోరారు. ఇందులో గెలుపొందిన విజేతలకు మెమెంటోలతో పాటు సుమారు 16 వేల రూపాయల నగదు బహుమతులను మాతృశ్రీ స్వచ్ఛంద సంస్థ ద్వారా అందజేయనున్నామని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళాకారులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు పిల్ల రాంబాబు, మారుతీ ప్రసాద్, పోతిన శివ, రాఘవాచారి, రాంబాబు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# 'డయల్ యువర్ కమిషనర్' మరియు 'స్పందన' కార్యక్రమములు

### నిర్వహించిన అదనపు కమిషనర్ ఎ.వి.రమణి



విశాఖపట్నం :- డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంనకు 21 ఫోన్ కాల్స్, స్పందనలో 73 ఫిర్యాదులు వచ్చాయని జివిఎంసి అదనపు కమిషనర్ ఎ. వి. రమణి తెలిపారు. సోమవారం ఆమె జివిఎంసి సమావేశ మందిరం నందు ఉదయం 10 గంటల నుండి 11గంటల వరకు టోల్ ఫ్రీ నెంబర్ 1800-4250-0009 ద్వారా డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం, ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 01 గంట వరకు "స్పందన" కార్యక్రమం నిర్వహించారు. డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో రెండవ జోనుకు 04, మూడవ జోనుకు 04, నాలుగవ జోనుకు 04, అయిదవ జోనుకు 02, ఆరవ జోనుకు 04, ఏడవ (అనకాపల్లి) జోనుకు 01, ఎనిమిదవ జోనుకు 01, యు.సి.డి. విభాగమునకు 01, మొత్తము 21 ఫిర్యాదులు ఫోను ద్వారా స్వీకరించారు. "స్పందన" కార్యక్రమంలో స్వీకరించిన 73 ఫిర్యాదులు: "స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులు మొదటవ(భీమిలి) జోనుకు 01, రెండవ జోనుకు 07, మూడవ జోనుకు 09, నాలుగవ జోనుకు 07, ఐదవ జోనుకు 15, ఆరవ జోనుకు 13, ఎనిమిదవ జోనుకు 04, మెయిన్ ఆఫీసు నకు 17, మొత్తము 73 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ ఫిర్యాదులను పరిశీలించిన అదనపు కమిషనర్ ఉన్నతాధికారులతోను, జోనల్ కమిషనర్లతోను మాట్లాడుతూ డయల్ యువర్ కమిషనర్, స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకుగాను తగు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజినీరు రవి కృష్ణరాజు, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ సి. వాసిదేవ రెడ్డి, డి.సి.(ఆర్) నల్లనయ్య, జె.డి.(అమృత్) విజయ భారతి, ఎ.డి.(హార్టికల్చర్) ఎం.దామోదర రావు, పర్యవేక్షక ఇంజినీర్లు గణేష్ బాబు, రాజారావు తదితర అధికారులు పాల్గొన్నారు.



మొదటి పేజీ తరువాయి

# రాష్ట్రంలో ప్రతి మహిళ సెల్‌ఫోన్లో 'దిశ' యాప్ ఉండాలి

ఆపరేషన్‌లో ఉన్నాయని.. కడపలో మరో కోర్టు అందుబాటులోకి వస్తుందని పోలీసులు తెలిపారు. ఈ కోర్టుల్లో గవర్నమెంటు ప్లీడర్లను పూర్తిస్థాయిలో ఉంచాలని సీఎం జగన్ ఆదేశించారు.ఎక్కడా ఖాళీలు లేకుండా ప్రభుత్వ న్యాయవా దులను నియమించాలన్న సీఎం, దీనికోసం సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ల పనితీరుపైనా నిరంతరం సమీక్ష చేయాలన్న సీఎం, వారి పనితీరుపైనా కూడా పర్యవేక్షణ చేయాలని తెలిపారు.

'దిశ' ఒన్‌స్టాప్ సెంటర్ల పనితీరుపైనా, సచివాలయాలల్లో మహిళా పోలీసుల వ్యవస్థపైనా సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది సెప్టెంబరు వరకూ 2,652 కేసులను దిశ ఒన్‌స్టాప్ సెంటర్ల ద్వారా హేండిల్ చేశామని అధికారులు తెలిపారు. దేవాలయాల్లో భద్రతకోసం 51,053 సీసీ కెమెరాలు పెట్టించామన్నారు అధికారులు.

**బాధితులకు సత్వర న్యాయంపై దృష్టిపెట్టండి**

"అమ్మాయిలపై అఘాయిత్యాలను నివారించడమే కాదు, దురదృష్టకర ఘటనలు జరిగినప్పుడు అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరిం చాలి. శరవేంగా బాధితులను ఆదుకోవాలి. వారికి ఇవ్వాల్సిన పరిహారాన్ని సత్వరమే అందించేలా చూడాలి. ఘటన జరిగిన నెలరోజుల్లోపు బాధిత కుటుంబాలకు అందజేయాలి. ఎక్కడైనా అలసత్వం జరిగితే వెంటనే నా కార్యాలయానికి సమాచారం ఇవ్వండి" అని సీఎం జగన్ సూచించారు.

**కాలేజీలు, యూనివర్శిటీలు డ్రగ్ ఫ్రీగా ఉండాలి**

కాలేజీలు, యూనివర్శిటీలు 'మాదక ద్రవ్య రహితంగా తయారు కావాలి. ఇందుకుగాను తక్షణ చర్యలకు సీఎం జగన్ ఆదేశించారు. "రాష్ట్రంలోని అన్ని కాలేజీలు, యూనివర్శిటీల్లో పర్యవేక్షణ ఉండాలి. మాదకద్రవ్యాల ఉదంతాలు ఉన్నాయా.. లేవా.. సమీక్షించాలి. ఉంటే డ్రగ్సని ఎవరు పంపిణీ చేస్తున్నారు, ఎక్కడ నుంచి వస్తున్నాయన్న దానిపై ప్రత్యేక దృష్టిపెట్టాలి. కాలేజీలు, యూనివర్శిటీల్లో మాదకద్రవ్యాల ఆనవాళ్లు ఉండకూడదు. ప్రతి నాలుగు వారాలకు ఒకసారి దీనిపై ప్రగతి నివేదికలు సమర్పించండి" అని సూచించారు. 'మద్యం అక్రమ తయారీ, రవాణాలపై ఉక్కుపాదం మోపాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో అక్రమంగా మద్యం తయారీ, అక్రమ రవాణాలపై ఎస్ఈబీ సహా... పోలీసులు ఉక్కుపాదం మోపాలి. అధికారంలోకి రాగానే 43వేల బెల్టుషాపులు తీసేశాం.. మద్యం అమ్మే దుకాణాలను మూడోవంతు తగ్గించాం. ప్రభుత్వమే మద్యం దుకాణాలు నిర్వహించి, మద్యం రేట్లు పెంచడం వల్ల మద్యం వినియోగం గణనీయంగా తగ్గింది. మద్యం అక్రమ రవాణా, తయారీకి ఆస్కారం ఇవ్వకూడదు. దీన్ని నిరోధించడానికి అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలి. ఎస్ఈబీతోపాటు, పోలీసులు కూడా కఠినంగా వ్యవహరించాలి. ఇసుక అక్రమ రవాణాపైన కూడా చర్యలు తీసుకోవాలి. గుట్కా నిరోధంపైనా కూడా దృష్టిపెట్టాలి. ఈ ప్రభుత్వం వచ్చాక గ్రామ, వార్డు సచివాలయాల్లో సుమారు 15వేల మంది మహిళా పోలీసులను నియమించాం. ఈ మహిళా పోలీసులకు శిక్షణ ఇవ్వాలి.. డిసెంబరు నాటికి పూర్తిచేయాలి. వచ్చే ఏడాది కనీసంగా 6 నుంచి 7వేల మంది పోలీసుల నియామకాలపై దృష్టిపెట్టాలి.

దీనికి సంబంధించి సంబంధిత శాఖలు సిద్ధం కావాలన్న సీఎం జగన్ సూచించారు.

ఈ సమీక్షా సమావేశానికి హెూంశాఖ మంత్రి మేకతోటి సుచరిత, సీఎస్ డాక్టర్ సమీర్ శర్మ, డీజీపీ గౌతం సవాంగ్, ఆర్థిక శాఖ కార్యదర్శి కె సత్యనారాయణ, హెూంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్, మహిళా శిశు సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఏ ఆర్ అనురాధ, ఇంటలిజెన్స్ చీఫ్ కే వి రాజేంద్రనాథ్ రెడ్డి, వివిధ రేంజ్‌ల డీఐజీలు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# రూ.800 కోట్ల మేర విశాఖ స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులు పూర్తి

ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులు, సంబందిత ప్రతినిధులతో చర్చించి స్నేహపూర్వక పరిష్కారమార్గాన్ని చూపించాలని డిమాండ్ చేసారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ చట్టాలపై తక్షణమే పునరాలోచించాలని అన్నారు. కేంద్ర టూరిజం, పోర్టులు, షిప్పింగ్ శాఖా సహాయ మంత్రి శ్రీపాద్ వై నాయక్ పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు ట్విట్టర్ వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కాంక్షిస్తున్నానని పేర్కొన్నారు.

# వైద్యశాస్త్రంలో ఇద్దరికి నోబెల్ బహుమతి..!

శాస్త్రవేత్తలు సమాధానాన్ని కనుగొన్నారని నోబెల్ జ్యూరీ తెలిపింది. డేవిడ్ జూలియస్ అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలో ప్రొఫెసర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇక మరో శాస్త్రవేత్త అర్డెమ్ పటాపౌటియన్ కూడా కాలిఫోర్నియాలోని స్క్రిప్స్ రీసెర్చ్‌లో కేంద్రంలో ప్రొఫెసర్‌గా ఉన్నారు.



చెన్నై లోని టి నగర్లో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో తమిళనాడు (ఎల్ఏసి చైర్మన్) లోకల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గా నియమితులైన శేఖర్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి.



చెన్నై లో కంచి 'అతివరదర్ స్వామి' ఆలయ ప్రధాన అర్చకులు టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ని కలిసి ఆశీర్వచనం చేశారు

# 'స్వచ్ఛ' గ్రామం జగనన్న సంకల్పం

## వెన్నలపాలెం గ్రామసభలో సర్పంచ్ ఇంజినేర్ అప్పారావు



పరవాడ : స్వచ్ఛగ్రామం జగనన్న సంకల్పం అని వెన్నలపాలెం సర్పంచ్ వెన్నల అప్పారావు అన్నారు వెన్నలపాలెం గ్రామంలో ఏర్పాటుచేసిన గ్రామసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ వెన్నలఅప్పారావు మాట్లాడుతూ...

దివంగతసిఎం వైయస్ అర్ జయంతిరోజున (జూలై8వతేథీన)జగనన్న స్వచ్ఛ సంకల్పం అనే బ్రహ్మత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చూట్టారు అన్నారు. ప్రతిరోజు ఇంటింటినుంచి చెత్తను సేకరించడం, ప్రతిరోజు రోడ్లును ఉడ్చి రోడ్లును పరిశుభ్రంగా ఉంచడము ఈ పథకం యొక్క ముఖ్యఉద్దేశ్యమనీ అన్నారు. జలజీవన్ మీషన్ పథకం గూరించి ప్రజలుకు వివరించారు. స్థానిక సమస్యలు ఎమైనా ఉంటే త్వరితగతంగా పరి ష్కరిస్తామనీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వెన్నల అరుణ కుమారి, వైస్ సర్పంచ్ వెన్నల సన్యాశిరావు, పైలరధాల సన్యాశిరావు మరియు సచివాలయ సిబ్బంది మరియు వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# అచారితాలోజ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సుందరపు అప్పారావు



పరవాడ : మెంబెర్ జాతీయ వెనుక బడిన తరగతుల కమిషన్ న్యూ ఢిల్లీ శ్రీ ఆచారి తాలోజ్ సోమవారం విశాఖపట్నం వచ్చిన సందర్భంగా లంకెలపాలెం వైస్సార్సీపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుందరపు అప్పారావు మాట్లాడుతూ లంకెల పాలెం లో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి సమస్య గురించి వివరించారు. ఈ సమావేశంలో...

వైస్సార్సీపీ సీనియర్ నాయకులు వై. వెంకటరావ్, నగర యువజన ప్రధాన కార్యదర్శి సుందరపు శ్రీనివాస్,కతా శ్రీను, 85వార్డు యూత్ లీడర్ గెంజి సురేష్, కతా నూకేష్, సిమ్మా దేముడు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు తప్పనిసరి వేయించండి

## - గవరవరం పశువైద్యాధికారి డాక్టర్ టి.ప్రశాంత్ కుమార్



లక్కవరం లో పశువైద్యం నిర్వహిస్తున్న గవరవరం పశు వైద్యాధికారి ప్రశాంత్ కుమార్

చోడవరం :- వర్షాకాలంలో పశువులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు తప్పనిసరిగా వేయించాలని గవరవరం పశు వైద్యాధికారి డాక్టర్, టి. ప్రశాంత్ కుమార్ రైతులకు సూచించారు. మండలంలోని లక్కవరం గ్రామంలో పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాల కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులలో సాధారణంగా వచ్చే వ్యాధుల పట్ల స్థానిక రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రమ్ రెడ్డి వెంకటరమణ, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్లినికల్ ట్రయల్స్, అడ్వాన్స్డ్ రీసెర్స్ లో సర్టిఫికేట్ కోర్సులు ప్రారంభం

## -ఎస్ఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ -ప్రారంభించిన ఐఎంఏ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ జె.ఏ.జయలాల్



విశాఖపట్నం : క్లినికల్ ట్రయల్స్, అడ్వాన్స్ రీసెర్చ్ లో సర్టిఫికేట్ కోర్సులను ఎస్ఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెలో ప్రారంభించారు. ఈ రోజు ఆంకోసా సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐఎంఏ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ జె.ఏ జయలాల్ లాంఛనంగా ఈ కోర్సులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఐఎంఏ జనరల్ సెక్రటరీ డాక్టర్ జయశ్రీ ఏలె, ఐఎంఏ-ఏఎంఎస్ నేషనల్ చైర్మన్ డాక్టర్ శ్రీహరి రావులు పాల్గొని ప్రసంగించారు. సర్టిఫికేట్ కోర్సులు క్లినికల్ ట్రయల్స్ రంగంలో నిపుణులను తీర్చిదిద్దడానికి, నైపుణ్యాలను పెంపొందించడానికి ఉపయుక్తంగా నిలుస్తుంది. ఐసిహెచ్ ద్వారా నిర్వహిస్తున్న ఈ కోర్సులు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అందించడం జరుగుతుంది. ఎస్ఆర్ఎ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్, అకాడమి ఆఫ్ మెడికల్ స్పెషాలిటీతో సంయుక్తంగా ఈ కోర్సులను నిర్వహిస్తుంది. ఈ కోర్సులను ఎంబిబిఎస్, ఎండి. ఎంఎస్, బిడిఎస్,ఎండిఎస్ విద్యార్థులకు, వివిధ కళాశాలల విద్యార్థులకు సైతం అందించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఎస్ఆర్ఐఎంఎస్ నిర్వాహకులను ప్రాజెక్టు అధిపతి డాక్టర్ శ్రీనివాస్ తదితరులను ఐఎంఏ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ జె.ఏ జయలాల్ అభినందించారు.



# 800 లీటర్ల పులుపు ధ్వంసం

మాకవరపాలెం : నాటుసారా తయారీకి సిద్ధం చేసిన 800 లీటర్ల బెల్లం పులుపును పోలీసులు ధ్వంసం చేశారు. మండలంలోని పైడిపాల శివారులో సారా తయారు చేస్తున్నట్లు అందిన సమాచారంతో ఎస్సై రామకృష్ణారావు ఆధ్వర్యంలో దాడులు చేశారు. ఈ దాడిలో ప్లాస్టిక్ డ్రమ్ములతో నిల్వ చేసిన 800 లీటర్ల పులుపు, సామగ్రిని ధ్వంసం చేశారు. సారా విక్రయాలు, తయారీపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు.

# బాటజంగాలపాలెం విఆర్ఓ ను మార్చాలి

## - సర్పంచ్ పడాల వెంకటరమణ



సబ్బవరం : మండలంలోని బాట జంగాలపాలెం గ్రామంలో వి ఆర్ వో గా పనిచేస్తున్న ఎన్ నారీమణి పనితీరు బాగోలేని కారణంగా ఆమెను మార్చి వేరొక వీఆర్వో ను నియమించ వలసినదిగా బాటజంగాలపాలెం గ్రామ సర్పంచ్ పడాల వెంకటరమణ, పాలకవర్గ సభ్యులు వినతి పత్రాన్ని సోమవారం మండల తాసిల్దార్ రమాదేవి కి వినతి పత్రం సమర్పించారు. తాసిల్దార్ కు సమర్పించిన వినతి పత్రం లో విఆర్ఓ నాగమణి సక్రమంగా విధులు నిర్వహించడం లేదని, ఆమె మాట్లాడే విధానం గ్రామస్తులు ఎవ్వరికీ నచ్చడం లేదని,ఆమె గ్రామంలో ఏ మీటింగ్ కు హాజరు కావడం లేదని, గ్రామ స్తులు ఎవరైనా ఫోన్ చేసినా సమాధానం చెప్ప లేదని గ్రామస్తులు ఆరోపించారు. పైగా ఇటీవల జరిగిన గులాబీ తుఫాన్లో పంట నష్టం గురించి రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. పంచాయతీ పాలక వర్గానికి, సచివాలయ సిబ్బంది గాని పంట నష్టం గురించి తెలియ పరచ లేదని అటువంటి వీఆర్వో ని తొలగించి వేరొకరిని నియ మించి ప్రజల సమస్యలు పరిష్క రించాలని గ్రామస్తులంతా ముక్త కంఠంతో కోరుచున్నాం. ఈ కార్యక్రమంలో

గ్రామ ఉప సర్పంచ్ ఎస్ కె మదిన్, వార్డ్ మెంబర్ బలి రెడ్డి నూకరాజు, గొర్లి నూక రాజు, ఎన్ ఈశ్వరరావు, ఎన్ కోటి లింగం, పడాల అప్పలరాజు, పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే అధీప్‌రాజ్



పరవాడ:తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని పెందుర్తి శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్ ,పెందుర్తి నియోజకవర్గ ఇన్చార్జి అన్నం రెడ్డి అజయ్ రాజ్ మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పెందుర్తి నియోజకవర్గం కు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పదవి కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు.నియోజకవర్గం లో ప్రధాన సమస్యలు తాడి తరిలింపు మరియు తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు.

# కోడిపందాలపై దాడులు

## నర్సీపట్నం రూరల్ సిఐ శ్రీనివాసరావు



నాతవరం : కోడిపందాలపై దాడి చేసి ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు నర్సీపట్నం రూరల్ సిఐ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండలంలో గునుపూడి గ్రామ సమీపంలో కోడి పందాలు ఆడుతున్నారని సమాచారం తెలియడంతో నాతవరం ఎస్సై శేఖరం తమ సిబ్బందితో దాడి చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో ఎనిమిది మందిని అదుపులో తీసుకోవడంతో పాటు 15 బైక్‌లు, ఒక కారు, ఐదు కోళ్లు, రూ.5230 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు చెప్పారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలంటూ వైద్య సిబ్బంది ఆటో ప్రచారం

## - దోమల నివారణకు పరిసరాల పరిశుభ్రత పాటించండి
## - గవరవరం పిహెచ్‌సి వైద్య అధికారిణి డాక్టర్ దమయంతి



జన్నవరం లో ఆటోలో ప్రచారం చేస్తున్న వైద్య సిబ్బంది

చోడవరం : వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండలంలోని గవరవరం పి హెచ్ సి వైద్య సిబ్బంది జన్నవరం, పి ఎస్ పేట, అంకు పాలెం తదితర గ్రామాల్లో సోమవారం ఆటో ప్రచారం నిర్వహించారు. వర్షాకాలంలో వచ్చే సాధారణ జ్వరాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర వాటిపై ప్రజలకు కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గవరవరం పి హెచ్ సి వైద్య అధికారిని డాక్టర్ దమయంతి మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో పరిశుభ్రత పాటించాలని, ప్లాస్టిక్ వస్తువులు, టైర్లు, రుబ్బురోలు, ప్లాస్టిక్ డ్రమ్ముల లో, మురికి గుంటలు వద్ద నీరు నిల్వ లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే టైఫాయిడ్ ,మలేరియా, డెంగ్యూ జ్వరాలు బారిన పడకుండా దోమల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. 2,3 రోజులకు మించి జ్వరం ఉంటే నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని వైద్యులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గవరవరం పి హెచ్ సి సూపర్వైజర్ నాగేశ్వరరావు, , ఏఏ ఎం.పద్మ, గౌరీ, సత్యవతి, హెల్త్ అసిస్టెంట్ రవికుమార్, విశ్వనాథ్, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# హిందీ పరీక్షల సర్టిఫికేట్ లు పంపిణీ

భీమునిపట్నం: ఆదర్శ హిందీ ప్రేమీ మండలి భీమునిపట్నం శాఖ మరియు దక్షిణ భారత హిందీ ప్రచార సభ చెన్నై ఆధ్వర్యంలో నిర్వహించిన హిందీ పరీక్షల సర్టిఫికెట్లు, మార్కుల జాబితాను పంపిణీ చేసినట్లు ఆదర్శ హిందీ ప్రేమీ మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు కాళ్ళ సూర్యరామకృష్ణారావు చెప్పారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాన్సాస్ ఇంజనీరింగ్ కళాశాల, విజయనగరం డైరెక్టర్ ప్రొఫెసర్ జి.ఎల్.ఎన్ రాజు, విశిష్ట అతిథి ఆదర్శ హిందీ ప్రేమీ మండలి గౌరవఅధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు ముందుగా గాంధీజి, శాస్త్రీజీ చిత్రపఠాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ గాంధీజీ జీవిత విశేషాలను శాస్త్రీజీ జీవితం లోని కొన్ని ముఖ్య ఘట్టాలను విద్యార్థినీ, విద్యార్థులు వివరించారు. సభకు అధ్యక్షత వహించిన కాళ్ళ సూర్యరామకృష్ణారావు మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ 1918 వ సంవత్సరంలో ఆదర్శ హిందీ ప్రచార సభను స్థాపించినారని, విద్యార్థినీ, విద్యార్థులు హిందీ బాషాను నేర్చుకొని దేశ సమమైక్యకు తోడ్పడాలనీ తెలిపారు.అనంతరం రాష్ట్ర భాషా ప్రవీణ, రాష్ట్ర భాషా విశారథ, ప్రవేశిక, రాష్ట్ర భాషా, మధ్యమ, ప్రాథమిక మరియు పరిచయ్ సర్టిఫికెట్లు 66 మందికి అతిథులు పంపిణీ చేసారు.

# 2వ వార్డులో పార్కు పనులు ప్రారంభం

భీమునిపట్నం : రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు 2వ వార్డు నమ్మివాని పేట కాలనీలో వార్డు ఇంఛార్జి శిల్లా సరళ రాణి కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్కుడెవోప్మెంట్ పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ 2వ వార్డులో మొత్తం 5 పార్కులు అభివృద్ధి చేయుటకు అవంతి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, స్థానిక ప్రజల అభ్యర్థన మేరకు మొదటగా నమ్మివాని పేట పార్కును నిర్మిస్తున్నామని, ఇప్పటికే 2వ వార్డులో 3 కోట్ల రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని 2వ వార్డు కి రైతు బజార్ రావడం మన అదృష్టమని అవంతి కృషితోనే 2వ వార్డుకి రైతు బజార్ మంజూరు చేశారని, అవంతి అండదండలతో త్వరలో 2వ వార్డును మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిల్ల భాస్కర్ రెడ్డి ,చిప్పాడ వెంకటేష్ , శిల్లా వంశీ రెడ్డి , వార్డు అధ్యక్షులు గడిదేసి సూరి బాబు ,సరగడ నాగి రెడ్డి,చెట్ల శ్రీను పాల్గొన్నారు.

# మంచానికే పరిమితమైన వ్యక్తికి వీల్‌ఛైర్ అందజేత



వీల్ ఛైర్ అందజేస్తున్న దృశ్యం

కొయ్యూరు : విశాఖ సిటీ పరిధిలో గత ఏడాది కాలం నుంచి రెండు కాళ్లు గుమ్మం బయట పెట్టలేని పరిస్థితితో కొట్టు మిట్లాడుతూ నడవలేని స్థితిలో ఉండి, మంచానికే పరిమితమై ఉన్న బమ్మిరెడ్డి నాగదుర్గకి నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్ విశాఖపట్నంలో వీల్‌ఛైర్‌ను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

# విజయభాను సంపాదకీయం

## మాతృ దేవోభవ.. పితృ దేవోభవ... ఆచార్య దేవోభవ..

మాతృ దేవోభవ.. పితృ దేవోభవ... ఆచార్య దేవోభవ.. అన్నారు పెద్దలు. సమాజంలో తల్లిదండ్రుల తర్వాతి స్థానం ఆచార్యునిదే. నాలుగు గోడల మధ్య ఉన్నత సమాజాన్ని తీర్చిదిద్దే రూపశిల్పి గురువు. అజ్ఞానాంధకారాన్ని తొలగించి, జ్ఞానమనే వెలుగును ప్రసాదించే చైతన్యశీలి గురువు. 'బండరాతిని శిల్పఖండముగ మలచి/ చెలువమ్ము గూర్చెడు శిల్పి రీతి/ కదలించి వీణ తీగలపైన రాగాలు/ పలికించు సంగీతపరుని భంగి/ జ్ఞానశూన్యపు చీకటి సంకటమ్ము/ గూడుకట్టిన చిన్నారి గుండెలందు/ చదువుదివ్వెలు వెలిగించి చక్కనైన/ తెలివినించు ఉపాధ్యాయకలననెంతు' అంటూ ఉపాధ్యాయుడిని అనేక రూపాలలో వర్ణిస్తారు వేముగంటి నరసింహాచార్యులు ఈ పద్యంలో. సమాజంలో మిగతావారి కంటే ఉపాధ్యాయునికి ప్రత్యేకమైన గుర్తింపు వుంది. వాస్తవానికి... రైతు పండిస్తే... కార్మికుడు సంపదను సృష్టిస్తాడు. ఈ క్రమంలో సృజనాత్మకత వెల్లివిరుస్తుంది. అలాగే, సంపద సృష్టికర్తలను సైతం తయారు చేసేవారు ఉపాధ్యాయులు. ఉన్నతమైన విలువలు, ఆదర్శాలు నేర్పుతూ వారిని తయారు చేస్తారు.

జాతీయోద్యమ కాలంలో ఉద్యమాన్ని ముందుండి నడిపిన వారిలో ఉపాధ్యాయులు అనేకమంది వున్నారు. అటువంటి స్ఫూర్తి మళ్లీ దేశానికి కావాలి. ఈ భావన ఉపాధ్యాయుల్లోనూ కలగాలి. దేశానికి ప్రధానమంత్రులు, రాష్ట్రపతులుగా వున్నవారు కూడా గురువు దగ్గర పాఠాలు నేర్చుకున్నవారే. కేవలం పిల్లలకు పాఠాలు చెప్పడం ఒక్కటే కాదు... సమాజాన్ని చైతన్యవంతం చేయడం ద్వారా అనేకమంది యువకులను ఉద్యమాల్లోకి తీసుకొచ్చారు. విద్యా సంస్థలను నెలకొల్పిన కందుకూరి, మహిళలు విద్య నేర్వాలని తొలిసారిగా గుర్తించిన మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే, అంబేద్కర్ వంటి వారు చదువుతోనే సమానత్వం అని చెప్పారు. ప్రజాస్వామ్యం, సమానత్వం, స్వేచ్ఛా భావాలు పాదుకొల్పారు. చదువు చెప్పే ఉప్యాధ్యాయుడు సమాజాన్ని ముందుకు నడిపించగలడు. అర్థం చేసుకునే శక్తి, ఆత్మవిశ్వాసం కలిగించగలడు.

నేడు యావత్ ప్రపంచం సంక్షోభంలో కూరుకుపోతోంది. కృత్రిమ ప్రచారార్భాటంలో కొట్టుకుపోతూ... సమాజానికి ఏది మంచి? ఏది చెడు? అనేది నిర్ణయించుకునే విచక్షణా శక్తిని కోల్పోతోంది. శతాబ్దాల తరబడి సోదరులుగా కలిసిమెలిసి జీవించిన వారి మధ్య మతం పేరుతో చిచ్చుపెట్టడంతో ఒకరిపై ఒకరు కత్తులు దూసుకునే పరిస్థితికి నెట్టబడింది. ఇప్పుడు ఈ సమాజానికి చికిత్స కావాలి. తన చికిత్సతో ఈ సమాజంలో చైతన్య దీప్తిని వెలిగించగలిగిన వాడు ఉపాధ్యాయుడు.

సమాజంలో తమ పాత్ర ఏమిటో ఉపాధ్యాయులకు అర్థమైతే, మార్పు తీసుకురావడం సులభమౌతుంది. ఒక భగత్‌సింగ్, ఒక మహాత్మా గాంధీ వంటి వారితో పాటు శాస్త్రజ్ఞులు, న్యాయమూర్తులు... వివిధ రంగాలకు చెందిన నిపుణులు తయారయ్యారంటే... వారిపై టీచర్ల ప్రభావం ఎంతోవుంది. కాబట్టి ఉపాధ్యాయులు ప్రజాస్వామ్యం, సమానత్వం, లౌకికతత్వం వంటి ఉన్నతమైన విలువలు తిరిగి నెలకొల్పేలా, ప్రస్తుతం ఈ దేశం ఎదుర్కొంటున్న సవాళ్లు, విచ్చలవిడి కార్పొరేట్ దోపిడీ నుంచి రక్షించుకునేలా సమాజాన్ని సమాయత్తం చేసే శక్తి టీచర్లకు వుంది. జాతీయోద్యమ కాలంలో కదలివచ్చిన యువతరం బ్రిటిష్ వారిని ఎదుర్కోవడంలో ముందుపీఠిన నిలిచారు. మళ్లీ ఈరోజు దేశాన్ని పట్టి పీడిస్తోన్న శక్తులకు వ్యతిరేకంగా ఉపాధ్యాయులు విజ్ఞానజ్యోతులను వెలిగించాలి. నేనేం చేయలేను, మన చేతిలో ఏం లేదు... అనే ఒక నీరస ధోరణిలోకి వెళితే... భారతజాతి జవసత్వాలు ఉడిగిపోతున్నట్టి జాతిగా మిగిలిపోతుంది. సమాజంలో జరుగుతున్న అన్యాయం, అక్రమాలను ఎదిరించే చైతన్యం, పట్టుదలను పెంపొందించి... ఈ జాతిలో తిరిగి జవసత్వాలు నింపి, దిశా నిర్దేశాన్ని, కర్తవ్యాన్ని బోధించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై వుంది. ఉపాధ్యాయులు పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడంతో పాటు... ఉత్తమ విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించగలరు.

# 24X7 మంచినీటి సరఫరా పథకం ప్రారంభం హర్షణీయం



కంచరపాలెం : గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ఏడిపి బ్యాంకు నిధులతో సంయుక్తంగా ప్రారంభించిన 24X 7 మంచినీటి సరఫరా పథకం పైలెట్ ప్రాజెక్టుగా విశాఖ ఉత్తర నియోజకవర్గం ఆయా పరిసర ప్రాంతాల్లో ప్రారంభమవడం హర్షణీయమని ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ అభివృద్ధి కార్పొరేషన్ డైరక్టర్ 53 వ వార్డు వైసిపి అధ్యక్షుడు గుజ్జ వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం ఒక ప్రకటనలో మాట్లాడారు . గత ప్రభుత్వంలో ఎన్నో ప్రాజెక్టులను ప్రారంభించి నిర్వీర్యం చేశాయని అదేవిధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఎన్నో ఏళ్లుగా ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను దశలవారీగా త్వరితగతిన పూర్తి చేయడం ఎంతో అభినంద నీయమన్నారు. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో పాఠశాలల విద్యార్థులకు, పాదచారులకు ఉద్యోగులకు ,ఎటువంటి అంతరాయమూ ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారన్నారు .సామాజిక భద్రత అవగాహన బృందాన్ని ఎన్ సి సి లిమిటెడ్ వార్డు లో ప్రతి ప్రాంతంలోనే ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. సంస్థ చేసే పనుల సమయంలో ప్రజలు పూర్తిగా సహకరించారని తెలిపారు .తద్వారా ఎన్నో ఏళ్లుగా తాగునీటి కొరత విశాఖ ప్రాంతంలో ఈ ప్రాజెక్టు ద్వారా అందరికీ 24X7 నీరు ప్రభుత్వం అందించడం రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి సూచనల మేరకు కెకెరాజు ఉత్తర్వుల మేరకు పైలట్ ప్రాజెక్టుగా ఈ ప్రాంతంలో మంచినీటి సౌకర్యం కల్పించడం చాలా అభినందనీయమని పేర్కొన్నారు.

# షియా ముస్లిం బరేల్ గ్రౌండ్ త్వరితగతిన కేటాయించండి



కంచరపాలెం : షియా ముస్లిం బరేల్ గ్రౌండ్ త్వరిత గతిన కేటాయించాలని కోరుతూ షియా ముస్లిం అల్ ఘదీర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి నాజిం అబ్బాస్

సోమవారం కలెక్టర్ కార్యలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో అర్జీ దాఖలు చేసారు. ఈసందర్భంగా షియా ముస్లిం అల్ ఘదీర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి నాజిం అబ్బాస్ మాట్లడుతూ గతంలో ముఖ్యమంత్రి వై.యస్ .జగన్ మోహన్ రెడ్డి గారికి క్యాంప్ కార్యలయంలో ఆయనకు కలిసి షియా ముస్లిం లకు బరేల్ గ్రౌండ్ కేటాయించాలని కోరుతూ అర్జీ పెట్టామని దింతో ముక్యమంత్రి అదేశాలతో మధురవాడ వద్ద చిన్నగదిలి తహశీల్దార్ వారు సర్వే నిర్వహించి కొంత మేర స్థలం గుర్తించారని అన్నారు . ఇదిలా వుండగా రోజులు గడుస్తున్న ఇప్పటి వరకు షియా ముస్లిం లకు బరేలి గ్రౌండ్ చూపించక పోవడంతో స్పందన కార్యక్రమం ద్వార పిర్యాదు చేసామన్నారు.

# దైవ సన్నిధానంను సందర్శించిన స్వామి స్వాత్మానందేంద్ర

## - సినీ నటులు మోహన్ బాబు స్వామీజీతో భేటీ





హైదరాబాద్ : హైదరాబాద్ లోగల విశాఖ శ్రీ శారదాపీఠ పాలిత ఆలయం ఫిలింనగర్ దైవ సన్నిధానాన్ని పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి సందర్శించారు. సోమవారం ఉదయం దైవ సన్నిధానం ప్రాంగణం లో ఉన్న దేవతామూర్తుల ఆలయాల్లో పూజలు చేసారు. ఆలయ సాంప్రదాయాలు, ఆగమ విధానాలపై అర్చకులు, పండితులతో చర్చించారు. ప్రత్యేక హెూమాలు, పూజల ద్వారా భక్తులకు చేరువ కావాలని, దసరా నవరాత్రుల్లో, కార్తీక మాసంలో వైభవోపేతంగా చేపట్టాలని సూచించారు. విశిష్టమైన వైదిక కార్యక్రమాలను ఏటా చేపట్టేలా ప్రణాళిక రచించాలన్నారు. ఆలయాభివృద్ధికి అర్చకులంతా సమిష్టి కృషి చేయాలని సూచించారు. అనంతరం ఆలయ కమిటీ ఛైర్మన్, సినీ నటులు మోహన్ బాబు స్వామీజీతో భేటీ అయ్యారు. ఆలయాభివృద్ధికి చేపడుతున్న చర్యలపై స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి చర్చించారు.

# కవి సమయం

## గగన కుసుమం

సాక్షిగా వస్తాను
ఈ భువనం నుండి గగనానికి
సామాన్యుడి బతుకుని
కన్నీటి నదిలో
కష్టాల నావపై
పయనింప చేస్తున్న
రాజకీయ నాయకుల చరిత్రలను
వివరించడానికి
సాక్షిగా వస్తాను
విద్య వినయములకు
స్వస్తి చెప్పి
తప్పుదోవ పడుతూ
మత్తు గమ్మత్తులకు
చిత్తు చిత్తుగా
బానిసలవుతున్న
యువతీయువకుల
విలాసాలను
విశదీకరించడానికి
సాక్షిగా వస్తాను..

**ఆకాశం సత్యప్రకాష్**

# పంచాంగం

మాసం :భాద్రపద; తిథి : చతుర్ధశి రా.6.27; ఉత్తర రా.1.59; వ.ఉ.9.28ల 11.02

**మంగళవారం 05-10-2021**

**మేషం** : మనోధైర్యం వలన అనుకున్న పనులు పూర్తి చేస్తారు. శారీరక శ్రమ, అకాల భోజనం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. చేపట్టిన పనులు నిర్విఘ్నంగా పూర్తి చేస్తారు. సామాజిక కార్య క్రమాల పట్ల ఆసక్తితో వ్యవహరిస్తారు. కళ, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. క్రీడలు, పోటీల్లో రాణిస్తారు. ప్రముఖులతో పరిచయాలు పెంచుకుంటారు. శ్రీమతి శ్రీవారు ఆరోగ్య విషయంలో ఆందోళన పడతారు. రాజకీయ వ్యక్తులకు చికాకులు తప్పవు.

**వృషభం** : నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. స్పెక్యులేషన్ కలిసివచ్చును. మీ లక్ష్యసాధనకు ప్రముఖులు, ప్రభుత్వ అధికారుల సహకారం అందుతుంది. ఆత్మీయులతో ఉల్లాసంగా గడుపుతారు. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. అవివాహితులకు అనుకూలం. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.

**మిధునం** : ఇతరులపై ఆధార పడక స్వశక్తితోనే మీ పనులు పూర్తి చేసుకోవడం శ్రేయస్కరం. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యంపై దృష్టిసారిస్తారు. వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత వహించండి. ఆత్మీయులకు ఒక ముఖ్య సమాచారం అందించడం వల్ల మీ గౌరవ ప్రతిష్టలు ఇనుమడిస్తాయి.

**కర్కాటకం** : వైద్య రంగంలో వారికి శ్రేయస్కరం. తలపెట్టిన పనులలో విఘ్నాలు, చీటికి మాటికి అసహనం ఎదుర్కొంటారు. మిత్రులలో ఒకరికి వీడ్కోలు పలుకుతారు. స్త్రీలకు చుట్టు ప్రక్కల వారితో సత్సంబంధాలు నెలకొంటాయి. విద్యార్థులలో నూతనోత్సాహం చోటు చేసుకుంటుంది. వాహన యోగం పొందుతారు.

**సింహం** : ఖర్చులు అధికంగా ఉంటాయి. వృత్తి, వ్యాపారాలకు సంబం ధించిన ఒక నిర్ణయం తీసుకుంటారు. ఆడిటర్లకు విశ్రాంతి లభించును. రాబడికి మించిన ఖర్చులు పెరగడంతో ఒకింత ఆందోళనకు గురవు తారు. స్త్రీలకు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు.

**కన్య** : కుటుంబీకుస మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. మార్కెటింగ్ రంగాల్లో వారికి అనుకూలత. నిరుద్యోగులతు ఆశాజనకం. దైవ, శుభకార్యాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. స్త్రీలు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు.

**తుల** : ప్రేమికుల మధ్య అభిప్రాయభేదాలు తలెత్తవచ్చు. వాహన చోదకులు వాహనం నడుపునపుడు మెలకువ వహించండి. ఆత్మీయులతో విందులు, పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. వస్త్ర, బంగారు, వెండి, లోహ, రత్న వ్యాపారస్తులకు పురోభివృద్ధి. ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది.

**వృశ్చికం** : స్త్రీలకు అపరిచిత వ్యక్తుల విషయంలో మెలకువ అవసకం. చేపట్టిన పనుల్లో విజయం సాధిస్తారు. ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. భాగస్వామి ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. వస్త్రాలు, వస్తువులు అమర్చుకుంటారు.

**ధనుస్సు** : టెక్నికల్, ఎలక్ట్రానికల్ రంగాలలో బాగా అభివృద్ధి చెందుతారు. ఆత్మీయుల కోసం ధనం విరివిగా వ్యయం చేస్తారు. సన్నిహితుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. స్త్రీలకు విలువైన వస్తువులు, ఆభరణాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లు సంతృప్తి, పురోభివృద్ధి.

**మకరం** : మీ ముఖ్యుల కోసం ధనం బాగా వెచ్చించవలసి వస్తుంది. నూతన దంపతులకు ఎడబాటు తప్పదు. ఉద్యోగస్తులు శ్రమకు తగిన ఫలితం పొందుతారు. మీ సంతానం మొండి వైఖరి మిమ్ములను చికాకు పరు స్తుంది. దూరపు బంధువుల ఆరోగ్య విషయంలో ఆందోళన చెందుతారు. అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదాపడుట వల్ల ఆందోళనకు గురవతారు.

**కుంభం** : నిరుద్యోగులకు సదవకాశాలు లభిస్తాయి. మీ యత్నాలకు సన్నిహితులు అన్నివిధాలా సహకారం అందిస్తారు. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల తీరు ఆందోళన కలిగిస్తుంది. ప్రయాణాలు, బ్యాంకింగ్ వ్యవహారాల్లో మెలకువ వహించండి. విదేశీ యత్నాలు ఫలించగలవు.

**మీనం** : మీ సంతానం ఉన్నత విద్యావకాశాల గురించి ఆందోళన చెందు తారు. గృహంలో శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. బంధు మిత్రుల కలయికతో నూతన ఉత్సాహం కానవస్తుంది. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళుకువ అవసరం.

# ఆపదలో ఆదుకునే నారసింహుడు

## సంకీర్తన



నరసింహస్వామి తన భక్తుడైన ప్రహ్లాదుడిని రక్షించడం కోసమే ఆవిర్భవించాడు కనుక, భక్తులను ఆదుకోవడంలోను .. అనుగ్రహించడంలోను ఆయన ఎంత మాత్రం ఆలస్యం చేయడని అంతా విశ్వసిస్తుంటారు. ఆ స్వామి కొలువైన ప్రాచీనమైన క్షేత్రాల్లో ప్రకాశం జిల్లా పరిధిలో గల 'సింగరాయ కొండ' ఒకటిగా కనిపిస్తూ వుంటుంది. ఈ క్షేత్రం మహిమాన్వితమైనదని చెప్పబడే ఎన్నో సంఘటనలు ఇక్కడ కథలు .. కథలుగా వినిపిస్తూ వుంటాయి.

పూర్వం ఈ స్వామిని అర్చించే పూజారి, పసివాడైన తన బిడ్డతో సహా ఆలయానికి వెళ్లి, స్వామివారికి నైవేద్యం సమర్పించి వెనుతిరిగాడట. తన బిడ్డను ఆలయంలో మరిచిపోయి వెళ్లిన ఆయనకి, చాలా సేపటి తరువాత ఆ విషయం గుర్తుకు వచ్చింది. తన మతిమరుపుకు తిట్టుకుంటూ, పరుగు పరుగున ఆలయం దగ్గరికి చేరుకున్నాడు. పిల్లవాడు ఆకలితో ఏడుస్తూ ఉంటాడని అనుకుంటూ, ఆతృతగా తలుపులు తెరిచాడు.

ఆలయంలో ఆడుకుంటోన్న పిల్లవాడిని చూసి ఆనందంతో పొంగిపోయాడు. పిల్లవాడిని అక్కున చేర్చుకుని ''ఆకలి వేయలేదా?'' అని అడిగితే, నరసింహస్వామి మూర్తిని చూపించి ఆయన తనకి అన్నం తినిపించాడని చెప్పాడట. స్వామి ఇక్కడ ప్రత్యక్షంగా ఉన్నాడని చెప్పడానికి ఇదొక నిదర్శనమని చెబుతుంటారు. ఇక్కడి నారసింహుడు మనసున్నవాడనీ .. మహిమగలవాడనీ .. ఆపదలో ఆదుకునే బంధువని విశ్వసిస్తుంటారు.

### ఈ శకునం శుభసూచకమే !

ఏదైనా ఒక ముఖ్యమైన పనిమీద ఎక్కడికైనా వెళ్లాలని అనుకున్నప్పుడు, శకునం చూసుకుని బయలుదేరుతూ వుంటారు. కాస్త ఆలస్యమైనా మంచి శకునం చూసుకునే అడుగు బయటికి పెడుతుంటారు. ఇలా మంచి శకునం చూసుకుని బయలుదేరడం వలన, వెళ్లిన పని సఫలీకృతమవుతుందనే విశ్వాసం పూర్వకాలం నుంచీ వుంది. ఎవరికి వాళ్లు తాము తలపెట్టేకార్యాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తికావాలనే ఆశిస్తారు. అందుకే శకునానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుంటారు.

ఈ నేపథ్యంలో కొన్ని శకునాలు మంచివిగా ... మరికొన్ని శకునాలు అందుకు విరుద్ధమైనవిగా చెప్పబడుతున్నాయి. ఇక కార్యసిద్ధిని కలిగించే శకునాలలో పూలు - పండ్లు కనిపిస్తూ వుంటాయి. సాధారణంగా దైవదర్శనానికి వెళ్లాలని అనుకోగానే ముందుగా గుర్తుకువచ్చేది పూలు .. పండ్లే. భగవంతుడిని పూలతో అలంకరిస్తూ .. అర్చిస్తూ వుంటారు. ఆయనకి వివిధరకాలైన పండ్లను నైవేద్యంగా సమర్పిస్తూ వుంటారు.

ఇక శుభకార్యాలలోను పూలు - పండ్లకి ప్రధానమైన స్థానం ఇవ్వబడుతుంది. ఇవి లేకుండా శుభకార్యమనేది జరగనే జరగదు. దీనినిబట్టి పూలు - పండ్లు ఎంతటి శుభప్రదమైనవో అర్థంచేసుకోవచ్చు. అందువలన పూలబుట్టతో గానీ .. పండ్లబుట్టతో గాని ఎవరైనా ఎదురురావడం శుభసూచకంగా విశ్వసించడం జరుగుతోంది. పూలతోను ... పండ్లతోను కూడిన శకునం మంచిదిగా భావించి వెంటనే బయలుదేరవచ్చని స్పష్టం చేయబడుతోంది.

# కేంద్ర ప్రభుత్వం పట్టని రైతన్నల కష్టాలు

**- సిపిఐ మండల కార్యదర్శి గరికిన రాజు**




దేవరాపల్లి : రోజురోజుకు రైతన్నల కష్టాలు దేశంలో పెరిగిపోతున్నాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతే రాజు అన్న నినాదం తప్ప రైతుకు చేసేదేమీ లేదని ప్రభుత్వాల తీరుపై మండల సిపిఐ కార్యదర్శి గారికి గరికిన రాజు అన్నారు. సోమవారం స్థానిక సిపిఐ మండల కార్యాలయంలో మాట్లాడుతూ కేంద్ర సహాయ హోమ్ మినిస్టర్ ను బర్తరఫ్ చేయాలని రైతులను చంపిన బిజెపి గుండాలపై మర్డర్ (క్రిమినల్) కేసులు పెట్టి వెంటనే అరెస్టు చేయాలని ఉత్తరప్రదేశ్ లో లక్మీపూర్ ఖేహేరీలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతు లపై బీజేపీ గుండాల దాడి చేసి ముగ్గురు రైతులను చంపారు. మరోకరిని కాల్చి చంపారు. మరికొంతమందిని గాయపరిచారు. బిజెపి గూండాల దాడిని ప్రజాస్వామ్య వాదులందరు ప్రజా సంఘాలు మిత్రపక్ష పార్టీలు ఖండించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేయాలని విజ్ఞప్తి ఆయన ఆకాంక్షించారు. సమస్యలపై ఆందో ళన చేస్తున్న రైతాంగపై దాడి చేయడం చాలా దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఈ దాడికి పాల్పడిన కేంద్ర హోమ్ మంత్రి అజయ్ మిశ్రా ను బర్తరఫ్ చేయాలని, దాడికి పాల్పడిన బిజెపి గుండాల పై మర్డర్ కేసులు పెట్టి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ చనిపోయిన రైతన్నలకు ఆత్మ శాంతి చేకూరాలని రైతన్న దేశానికి వెన్నుముక అని రైతు లేకపోతే దేశమే లేదని ఒక అప్పటికీ ఈ ప్రభుత్వాలు రైతు అనే వారిని లేకుండా చేసే పరిస్థితి కనిపి స్తోందని, ఇకనైనా ప్రభుత్వాలు తీరు మార్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్. శివ, ఎమ్. మహేష్, ఎస్. నాని పాల్గొన్నారు.

## ఎస్టిమేషన్ వేసి ఇవ్వండి

### అప్పు చేసి అయినా తాగునీటి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తాం

**ఆర్.డబ్ల్యూ.ఎస్ ఈఈ తో దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి**



పాడేరు : ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయితీ పరిధిలో గల గ్రామాల్లో మంచినీటి సమస్య చాలా ఎక్కువగా ఉందని దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అర్.డబ్ల్యూ.ఎస్ ఈఈ ని కలిసి పంచాయితీలో నెలకొన్నా సమ స్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేయడం జరిగింది సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ కుమ్మరిపుట్టు గ్రామంలో కొత్తగా పైపు లైన్ వేయాలని మంచి నీటి ట్యాంక్ ఏర్పాటు చేయాలని అదే విధంగా గన్నేడ గ్రామంలో మంచినీటి మోటర్ మరియు పైపు ఏర్పాటు చేయలని మురలిపుట్టు, కోడపుట్టు గ్రామాల్లో కరెంట్ మీటర్ ఏర్పాటు చేయాలని గతంలో మంచినీటి పనిలో కరెంటు మీటర్ కూడా వేయటానికి ఎస్టిమేషన్ ఉందో లేదో చెప్పలని ఒక వేళ ఎస్టిమేషన్ వేసి ఉంటే ఆ రోజు కరెంటు మీటర్ ఎందుకు వేయలేదో ఆ రోజు పని చేసినా వారిపై చర్యలు తీసు కోవాలని వెంటనే ఎస్టిమేషన్ వేసి ఇవ్వండి అప్పు చేసి అయిన మంచినీటి సమస్యలు పరిష్కరనికి కృషి చేస్తా మని గతంలో మంచినీటి సమస్య ఉండటంతో అనేక మంది అనారోగ్యనికి గురి కాబడ్డ సందర్భాలూ ఉన్నా యని అధికారులు, ప్రభుత్వం ప్రజాప్రతినిధులు ప్రజా ఆరోగ్యం కోసం పని చేయడానికి ఉన్నామని ప్రజల సంక్షేమం కోసం అప్పు చేసి అయిన మంచినీటి సమస్య పరిష్కా రానికి సిద్ధంగా ఉన్నామని డబ్బులు ఎలాగో ఇవ్వటం లేదు పనీ చేయటానికి పని అంచనా విలువ చెప్పాలని లేదాఆర్. డబ్ల్యూ.ఎస్ ఆఫీస్ ముందు ధర్నా తప్పదాని ఆర్.డబ్ల్యూ. ఎస్ ఈఈ తో సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు నాలుగు రోజులో ఎస్టిమేషన్ వేసి రెండు వారాల్లో సమస్యా పరిష్కరనికి చర్యలు తీసు కుంటామని దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామికి ఆర్.డబ్ల్యూ.ఎస్ ఈఈ హామి ఇచ్చారు.

# అమృతిఫల రైతుల 4వ వార్షికోత్సవం



సబ్బవరం : అమృతఫల రైతు ఉత్పత్తిదారుల కంపెనీ 4 వ వార్షిక సర్వసభ్య సమా వేశము కంపెనీ అధ్యక్షుడు శ్రీ వెన్నెల అప్పలనాయుడు అధ్యక్షతన కాంప్లెక్స్ ఆవ రణలో ఉదయం 11 గంట లకు ప్రారంభమయ్యింది ఈ సమావేశానికి నాబార్డు డిడిఎం. ఎస్.శ్రీనివాసరావు విశిష్ట అతిధిగా మామిడి శంకరావు జాగృతి మేనేజింగ్ డైరెక్టర్ మరియు అమృతిఫల ఎఫ్‌పిసీ, సీఇవో కందర్ప సుజాత పాల్గొన్నారు ముఖ్య అతిధిగా విచ్చేసిన డిడిఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ బారత దేశంలో ఇటువంటి రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు చేయూత అందిస్తుందని అనతి కాలంలోనే జాగృతి సొసైటీ ద్వారా స్థాపించిన అమృతిఫల రైతు ఉత్పత్తి 1015 మంది సభ్యులతో 40 లక్షల మూలధనం కలిగి 82.30 లక్షల రైతు ఉత్పత్తులు విక్రయించడం మరియు 44 వేలు రూపాయలు లాభం ఆర్జించడం రైతుసభ్యులకు గర్వకారణమని తెలిపారు రైతుల అభివృద్ధికి నాబార్డు నాబ్. కిసాన్ ద్వారా ఎస్ఎఫ్ఏసి ద్వారా రైతులకు వివిధ కార్యక్రమాలకు ఆర్థికంగా చేయూతనందిస్తోందన్నారు మరొక అతిధి శ్రీ మామిడి శంకరరావు మాట్లాడుతూ రైతుల ఆత్మభిమానం పెరగడానికి స్వర్గీయ కందర్ప రామకృష్ణ స్థాపించిన అమృతిఫల ఆర్‌పీసీ సబ్బవరం మండలానికి తలమానికమని సేంద్రీయ సాగు విధానాలు ప్రోత్సహించడంలో రైతు సంఘాలు బాగా పని చేస్తున్నాయని రైతులకు అండగా నిలుస్తోందని నాణ్యమైన విత్తనాలు ఎరువులు సొసైటీ రైతులకు అందించడం అభినందనీయం అని తెలిపారు అమృతిఫల సీఈవో గా కుమారి మౌక్తికను నియమిస్తూ పాలకవర్గం తీర్మానం చేసిందని మరలా కంపెనీ అధ్యక్షుడిగా వెన్నెల అప్పల నాయుడు ని,ఉపాధ్యక్షులు మజ్జల అప్పల నాయుడు తిరిగి ఎన్నుకోవ డమైనది కందర్ప సుజాత తెలిపారు. ఈ సమా వేశం అనంతరం సభ్యులందరికీ మొక్కలు పంపిణీ చేయడమైనది ఈ సమావేశంలో జాగృతి సిబ్బంది పాల్గొనడమైనది.

# ఎర్రజెండా గిరిజనులకు అండా

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.నరసింగరావు**



అనంతగిరి : సీపీఎం పార్టీ బలపర్చిన అభ్యర్థి దీసరి గంగరాజు అనంతగిరి జెడ్పీటీసీ గా గెలిచిన సందర్భంగా సోమవారం అభినందన సభ ఏర్పాటు చేశారు ముందుగా బొడ్డ చెట్టు కోలని నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం బహిరంగ సభ నిర్వహించారు ఈకార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ నరసింగరావు మాట్లాడుతూ సీపీఎం నుండి పోటీ చేసిన దీసరి గంగరాజు ను గెలిపించిన మండల ప్రజలకు అభినందనలు తెలియజేశారు ఎంతో నమ్మకంతో ఓట్లు వేసిన మీకు సీపీఎం పార్టీ వృణ పడి ఉంటుందని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ గిరిజన ద్రోహి పార్టీ అన్ని ఎద్దేవా చేశారు. అనంతగిరి నూతన జెడ్పీటీసీ సభ్యుడు దీసరి గంగరాజు మాట్లాడుతూ మీ నమ్మకాన్ని వమ్ము చెయనని మీ కోసం నిరంతరం పోరాటాలు చేస్తానని హామీ ఇచ్చారు ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకు రావాలని ఆయన కోరారు నా ద్వారా సాధ్యం కాకపోతే మీతో కలిసి పోరాటం చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కే లోకనాంధం సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఉమా మహేశ్వరరావు కోటేశ్వరరావు సీపీఎం మండల కార్యదర్శి కిల్లో మోస్య మండల స్థానిక సర్పంచ్ సోమెల రూతు కమిటీ సభ్యులు నాగులు జె సుబ్బారావు దేవన్న సీవేరి కొండలరావు క్రిష్ణ సింగులు పూర్ణనందు బుద్రయ్య మహిళా సంఘం నాయకులు జయ్య కాసులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీపీయస్ రద్దు, పిఆర్‌సి డిఏ అమలుకై

# యుటీఎఫ్ నల్ల బ్యాడ్జీ లతో నిరసన



అనంతగిరి : అనంతగిరి మండల కేంద్రము లో ఉద్యోగులకు రావలసిన పీఆర్‌సీ, డీఏ మరియు సీపీఎస్ రద్దు ప్రకటన చేయా లని అనంతగిరి మండల కేంద్రములో...

యుటీఫ్ జిల్లా సహ అధ్యక్షులు శెట్టి. రాంబాబు, మండల అధ్యక్షుడు పుడిగి దేముడు, కార్యదర్శి కమిడి. రఘు అధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుటీఫ్ నాయకులు బి.ఎస్.ఎన్.పడాల్, సమరెడ్డి. నగేష్,పి.వి.రమణ, అచ్చిబాబు,సూర్య కాంతం, జమితి.సత్యనారాయణ, నరాజి. మల్లేశ్వర రావు, పరమేష్, ప్రకాష్, రాంబాబు మొదలగు వారు పాల్గొన్నారు.

## ప్రజలు కి ఏమీ కావాలన్నా చేసిపెట్టే ముఖ్యమంత్రి

## మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి

35వవార్డు వైయస్ఆర్‌సీపీ కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు



విశాఖపట్నం : మన రాష్ట్రంలో యువత పైన రాష్ట్రాభి వృద్ధి ఆధార పడి ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి చెప్పిన స్వచ్ఛ సర్వేక్షణ పిలుపు ప్రకారం యువత మొత్తం స్వచ్ఛందగా ముందుకు రావాలని స్వచ్ఛ సర్వేక్షణ ప్రోగ్రాం లో భాగంగా చుట్టుపక్కల పరిసరాల ను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రభుత్వం తో కలిసి యువత అందరూ కలిసి పనిచేయడానికి రావాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా 35వ వార్డు లో ఉన్న గణేశ్వర పాఠశాల పక్కనే వున్న ఖాళీస్థలం నిరుపయోగంగా చెట్లు పెరిగి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారింది. ఈ విషయం మన వైయస్ఆర్‌సీపీ కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు కి స్థానికులు తెలిపారు. వెంటనే జివియంసి అధికారులు ని పిలిచి ఇక్కడ ఉన్న మొక్కలు రాళ్లు తొలగించాలని పబ్లిక్ ఉపయోగపడే వాకింగ్ ట్రాక్ ప్రజలు అందరి కి ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. మన కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అందరి కి ఆరోగ్యం చాలా ముఖ్యం అని ఆరోగ్యం ని కి ప్రాధాన్యత ఇవ్వాలని అని, ప్రజలకు అందు బాటులో ఇక్కడ ప్రజలు కి చాలా అవసరము అని అన్నారు. ప్రజలు కి ఏమీ కావాలి అన్న చేసిపెట్టే ముఖ్యమంత్రి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు.

35వ వార్డు ప్రజలు అందరూ ప్రభుత్వ మరియు కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు పని తీరు పట్ల చాల ఆనందంగా ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ కామేశ్వరరావు పబ్లిక్ వర్క్స్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ 35 వ వార్డు వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా

**- చోడవరంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు**



దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు సమక్షంలో ప్రమాణస్వీకారం చేస్తున్న ఆలయాల పాలకమండలి సభ్యులు

చోడవరం :- రాష్ట్రంలో హిందూ దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర దేవాదాయ , ధర్మాదాయ శాఖ మంత్రి వేల్లంపల్లి శ్రీనివాసరావు అన్నారు. చోడవరం పట్టణంలోని ప్రముఖ దేవాలయాలు స్వయంభు విఘ్నేశ్వరాలయము, స్వయంభూ గౌరీశ్వర స్వామి ఆలయం, కేశవ స్వామి ఆలయాలకు నూతనంగా ఏర్పాటైన పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి అనకాపల్లి ఎంపీ బీసెట్టి వెంకట సత్యవతి, విష్ణుమూర్తి దంపతులు సోమవారం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో జరి గిన ఈ కార్యక్రమంలో ముందుగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారినీ, స్వయంభూ విఘ్నే శ్వరుడు, గౌరీశ్వర స్వామి ఆల యాల్లో స్వామివార్లను దర్శించారు. అనంతరం జరిగిన సమా వేశంలో మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ చోడ వరం స్వయంభూ విఘ్నేశ్వరుడు స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేపడతా మన్నారు. ఎంపీ సత్యవతి మాట్లా డుతూ రాష్ట్ర అభివృద్ధికి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ విఘ్నేశ్వర ఆలయం, గౌరీశ్వర స్వామి ఆలయం, కోనేరు, హోల్డింగ్ రెస్ట్ హౌస్ లలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

## ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో

## తరగతి గదులు నిర్మాణం కు శంకుస్థాపన చేసిన మంత్రి అవంతి




భీమునిపట్నం : జీవీఎంసి భీమిలి జోన్ 4 వవార్డ్ పరిధి లో గల నేరెళ్లవలస కాలనీ లో ఉన్న ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలకు 12 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించనున్న తరగతి గదు లను రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి అవంతి శ్రీనివాస రావు సోమవారం శం కుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ ముఖ్యమంత్రి వై. ఎస్ జగన్ మోహన్ రెడ్డి వైద్యం విద్య కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారనీ తెలిపారు. అలాగే విద్యార్థి నీలు అంతా దిశా యాప్ ఉపయోగించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో4 వ వార్డు కార్పొరేటర్ దౌలపల్లి ఏడుకొండల రావు(కొండబాబు), జెడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, వైసిపి నాయుకులు ఎస్ కరుణాకర్ రెడ్డి , చిల్ల భాస్కర్ రెడ్డి, కొప్పల రమేష్ , జీ సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలేశున్ని దర్శించుకున్న పలువురు ప్రముఖులు, ఉన్నతాధికారులు





సింహాచలం: సింహగిరి పై వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారిని సోమవారం నాడు బంగ్లాదేశ్ భారత హై కమిషనర్ హెచ్ ఈ మహమ్మద్ ఇమ్రాన్ మరియు విజయవాడ సెంట్రల్ వైసీపీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మరియు నేవీ వెటరన్స్ బృంద సభ్యులు తదితరులు దర్శించుకున్నారు. సింహగిరి కి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు సాదర స్వాగతం పలుకగాఆలయంలో పూజలు అనంతరం...

కప్పస్తంబ ఆలింగనం లక్ష్మీ అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు బేడా మండపంలో వీరికి వైధి కులువేద ఆశీర్వచనం పలుకగా...

అధికారులు వీరికి స్వామివారి చిత్రపటం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## రోడ్డు ప్రమాదంలో పాస్టర్ సాల్మన్ రాజు కి గాయాలు



దేవరాపల్లి : రోడ్డు ప్రమాదంలో పాస్టర్ సాల్మన్ రాజు బంగారి కి ఎడమ కాలు కు బలమైన గాయం తగిలింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం దేవరాపల్లి నుంచి కాశీపురం బయలుదేరిన సాల్మన్ రాజు అల్లిపురం సమీపం వద్ద రోడ్డు పనులు చేస్తున్న ఒక లారీ వెనుక టర్న్ చేయడంతో అది గమనించిన సాల్మన్ రాజు ద్విచక్ర వాహనం మెదగా పోవడంతో అక్కడికక్కడే ఆయన ఎడమ కాలుకు బలమైన టువంటి గాయం తగలడంతో వెంటనే స్పందించిన స్థానికులు స్థానిక పీహెచ్సీకి తరలించడంతో వైద్యాధికారిణి ఎస్. లలిత ఆయనకు మెరుగైన వైద్యం అందించేందుకు 108 లో కేజీహెచ్ కు తరలించామన్నారు. ఈ విషయమై స్థానిక ఎస్ఐ పి.సింహాచలం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# సురభి నాటకోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ



విశాఖపట్నం : రంగసాయి నాటక సంఘం , శ్రీ సాయి సంతోషి నాట్యమండలి సంయుక్తంగా నిర్వహిస్తున్న సురభి నాటకోత్సవాల గోడ పత్రికను ఇటీవల ప్రముఖ సినిమా నటుడు , డైలాగ్ కింగ్ సాయికుమార్ ఆవిష్కరించారు.యం.వి.పి.కాలనీలోని వైజాగ్ ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ స్టూడియోస్లో జరిగిన కార్యక్రమంలో సాయికుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు . రంగసాయి నాటక సంఘం వ్యవస్థాపకులు బాదంగీర్ సాయి ఆధ్వర్యంలో జరుగుతున్న సురభి నాటకోత్సవాల గోడ పత్రికను తన చేతుల మీదగా ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని సాయికుమార్ అన్నారు. ఈనెల 27 నుంచి 31 వ తేదీ వరకు 5 రోజులపాటు మద్దిలపాలెం కళాభారతిలో జరిగే సురభి నాటకోత్సవాలను అందరూ తిలకించి కళాకారులను ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. అత్యంత ఆధునిక సౌకర్యాలతో స్మార్ట్ సిటీ విశాఖపట్నంలో ఫిల్మ్ స్టూడియో నిర్వహిస్తున్న రాకేష్ రెడ్డి రేఖా బోజ్నా అభినందించారు. ఈ సందర్భంగా బాదంగీర్ సాయి మాట్లాడుతూ 136 ఏళ్ల చరిత్ర కలిగిన సురభి నాటకాలను రంగసాయి నాటక సంఘం మరోసారి నగరానికి తీసుకుస్తోందని అన్నారు. శ్రీకృష్ణ లీలలు, జై పాతాళ భైరవి, బాలనాగమ్మ, మేడారం శ్రీ సమ్మక్క సారాలమ్మ, మాయాబజార్ నాటకాలు వరుసగా అయిదు రోజుల పాటు కళాభారతిలో ప్రదర్శి స్తున్నట్లు తెలిపారు. డోనర్ పాసులు తీసుకుని ఈ నాటకోత్సవాలను ప్రోత్సహించాలని కళాకారులు, కళాభిమానులను ఆయన విజ్ఞప్తి చేశారు. శ్రీ సాయి సంతోషి నాట్యమండలి వ్యవస్థాపకులు సురభి సింధూరి సంతోష్ మాట్లాడుతూ మహా విశాఖ నగరంలో మరోసారి తమ నాటకాలను ప్రదర్శించేందుకు రంగసాయి నాటక సంఘం అవకాశాలు కల్పించిందని చెప్పారు. సురభి నాటకోత్సవాలను ప్రోత్సహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైజాగ్ ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ వ్యవస్థాపకులు రేఖా బోజ్ , రాకేష్ రెడ్డి, ఆకాశవాణి సీనియర్ అనౌన్సర్ రాంభట్ల నృసింహాశర్మ, గాయిని సూర్య కుమారి, కళాకారులు శేఖర్, అన్వేష్, ధనుంజయ్, రాజేశ్వరి, పి.జె, వినయ్, ఆది తదితరులు పాల్గొన్నారు.

# టోకురు ఎమ్పీటీసీ సార రత్నకుమారి కు ఘన సన్మానం




అనంతగిరి : ఇది వరకు జరిగి ఈమధ్య లెక్కింపు అయిన ఎమ్పీటీసీ ఎన్నికల్లో విజయం సాధించిన టోకురు టీడీపీ తరపున గెలిచిన ఎంపీటీసీ అభ్యర్థి సారా రత్నకుమారి కి మరియు మాజీ సర్పంచ్ దొన్నుకు రాష్ట్ర యస్టీ సెల్ అధ్యక్షుడు సివేరి దొన్ను దొర. బొర్రా సర్పంచ్ జన్ని అప్పారావు. తది తరులు శాలు వాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దొన్నుదొర మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి టోకురు పంచాయతీ టోకురు ఎమ్పీ టీసి సెగ్మెంట్ కంచు కోట అని ప్రజలు తెలుగు దేశం పార్టీని అభి మానిస్తూ ఉన్నారు అని మీ ఋణం తీర్చు కోలేనదని మీకు తెలుగుదేశం పార్టీ ఋణపడి ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్య క్రమంలోబూరిజ లక్ష్మి, చిరంజీవి, నరాజి దయానిధి పాల్గొన్నారు,

# గిరిజన గ్రామాల్లో వైస్సార్ జగనన్న లిజాతీయ సేవా ట్రస్ట్ పర్యటన



అనంతగిరి : అరకు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని అనంతగిరి మండలం లోని సోమవారం కొండిభ గ్రామంలో వై యస్ అర్ జగనన్న జాతీయ సేవాట్రస్ట్ విశాఖపట్నం జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి గుజ్జెల మధుసూదన్ ఆధ్వర్యంలో ఒక సమావేశం జరిగింది. యీ సమావేశంలో ముఖ్య అతిధిలు గా జాతీయ వర్కింగ్ చైర్మన్ యన్ సురేంద్రరాజ్ రెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీ సిరిగిరి శెట్టి. అది లింగ వెంకయ్య దొర, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీమతి అప్పిలి రంభమణి సారధ్యం లో అనంతగిరి మండల కమిటీ నూతనంగా ఎన్నికజరిగింది. అనంతగిరి మండలం అధ్యక్షులు గా ధనుకోట గ్రామంచెందిన రేగబోయిన. స్వామి, సీరగం. రామునాయుడు ఉపాధ్యక్షులు(సిమిటి )గా జిల్లా వైస్ చైర్మన్ గా మజ్జి గంగన్న %వఞ% ఎంపీటీసీ (వేంగడ)అరకు నియోజకవర్గం వైస్ చైర్మన్ గా శిరగాం రామకృష్ణ (ఉప సర్పంచ్ పెద్దబిడ్డ. జిల్లా యూత్ వైస్ చైర్మన్ గా జన్ని అప్పలరాజు (రంజని వలస )యస్ ఈశ్వరరావు జిల్లా సభ్యులు. ఎంతో ఆడంబరం గా జరిగిన సమావేశంలో సురేంద్రరాజ్ రెడ్డి మాట్లాడు తు రాష్ట్రము లో యువతకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పైకి తీసుకొని వస్తామని, యీ దేశ భవిష్యత్ యువతరం చేతుల్లో ఉందని అన్నారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాలు పథకం ద్వారా ఎంతోమంది గిరిజనులు లబ్ది పొందుతున్నారని,ఇంకా ముందు ముందు ఎన్నో మరింత మంచి పథకాలు గౌరవ ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహనరెడ్డి ప్రవేశపెడతారని కొనియాడారు..

# ౖవి లిఉ్స్కటఉౌర్లిఉ గిక్ష్లేర్ల్గ్గిెఉట్ ఔిఁట్జ



పాడేరు : వన్ ధన్ వికాస కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించి గిరిజన మహిళలు చిరు వ్యాపారవేత్తలుగా ఎదగాలని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ అన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో వెలుగు అధికారులతో వన్ ధన్ వికాస కేంద్రాల నిర్వహణ హాట్ బజార్ల నిర్మాణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్ ధన్ వికాస కేంద్రాలు యంత్ర సామాగ్రి ముడిసరుకు శేఖర నిర్వహణ పనులు ప్రారంభ పై పలు సూచనలు చేశారు. ప్రతి వీడి వికేలో 300 మంది సభ్యులు ఉండాలని అందరూ కలిసి అధ్యక్షులను ఎన్నుకోవాలి అన్నారు. మొదట ఎం.ఎస్.ఎం. ఇ లా ఆధ్వర్యంలో సాంకేతిక శిక్షణ అందిస్తామని అనంతరం ముందుగా శిక్షణ పొందిన అభ్యర్థులు మిగిలినవి వీడి వికేల సభ్యులకు శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రతి నెల సర్వసభ్య సమావేశం నిర్వహించుకోవాలని రికార్డులు నిర్వహించాలని సూచించారు. హాట్ బజార్లో నిర్మాణాలు వేగవంతం. హాట్ బజార్ల నిర్మాణాలు ఈనెలాఖరుకు పూర్తి చేయాలని ఆదేశించారు. 46 హాట్ బజార్లకు 32 పనులు జరుగుతున్నాయని మిగిలినవి వెంటనే ప్రారంభించాలని అన్నారు. 7 హాట్ బజార్లకు స్థల సమస్య ఉందని వెలుగు ఏపిడి పిఓ దృష్టికి తీసుకొని వచ్చారు.పిఓ మాట్లాడుతూతాసిల్దార్ లతో మాట్లాడి స్థలం మంజూరు చేస్తామన్నారు.వీడి వీకే ల ద్వారా నిర్మాణాలు జరగాలన్నారు. నిర్మాణాలలో ఎక్కడ రాజీ పడకూడదు అన్నారు. వెలుగు సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను పర్యవేక్షించారు అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏ పీ డీ వి.మురళి పాడేరు ఏరియా కోఆర్డినేటర్ నీలాచలం. డిపిఎం సత్యనాయుడు, 11మండలాల ఎంపీఎం లు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా

# జివియంసి స్టాఫ్ & వర్కర్స్ యూనియన్ నిరసన దీక్ష




విశాఖపట్నం : గత 186 రోజులుగా విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రభుత్వ రంగ సంస్థల అఖిల పక్ష కార్మిక ప్రజా సంఘాల పరిరక్షణ కమిటీ జీవీఎంసీ గాంధీ పార్కులో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలకు సంఘీభావంగా వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ అనుబంధ జివిఎంసి స్టాఫ్ %డ%వర్కర్స్ యూనియన్ తన మద్దతును తెలిపింది. సోమవారం జరిగిన దీక్ష కార్యక్రమంలో పాల్గొన్న యూనియన్ సెక్రటరీ జనరల్ వి వి.వామన రావు మాట్లాడుతూ ఎన్నో యేళ్ళ పోరాట పటిమ,ప్రాణాలు ఆర్పనతో సాధించుకున్న విశాఖ ఉక్కు ను ప్రైవేటీకరణ చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం విచారకరమని అన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా ఎన్నో వేల మందికి ఉపాధి కల్పిస్తున్న ఈ ప్లాంట్ ను కేంద్ర ప్రభుత్వం తన ఆధీనంలోనే ఉండేలా నిర్ణయాన్ని పునః సమీక్ష జరపాలని డిమాండ్ చేశారు. అఖిలపక్ష జేఏసి కి ఎల్లపుడూ తమ యూనియన్ యూనియన్ తరపున సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.అలాగే తమ వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కమిటీ తరపున కూడా రాష్ట్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో కేంద్ర ప్రభుత్వంపై ప్రైవేటీకరణ నిర్ణయంపై పూర్తి ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో...

యూనియన్ అధ్యక్షుడు ఎన్.పద్మనాభరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ లు గొండు సీతారాం, గుమ్మడి నర్సింగ్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ బొట్ట ఎర్రాజి, ట్రెజరర్ పల్లా ఆనంద్, యూనియన్ ప్రతినిధులు జి.వి.కుమార్,ఎల్లయ్య, కోండ్రు చిన్న,పల్లా సతీష్, జి.వెంకు నాయుడు, పి.ఎల్లా రావు తదితరులు పెద్ద సంఖ్యలో కార్మికులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం పాలిటెక్నిక్ కి

# పోటెత్తుతున్న పాలీసెట్ విద్యార్థులు

**- గతంలో ఎన్నడూ లేనివిధంగా అధిక సంఖ్యలో పాలిటెక్నిక్ లో జాయిన్ అయినందుకు వస్తున్న విద్యార్థులు**



విశాఖ జిల్లా (నర్సీపట్నం) గతంలో ఎన్నడూ లేనివిధం నర్సీపట్ం ప్రభుత్వ పాలిటెక్నిక్ లో జాయిన్ అయ్యేందుకు విద్యార్థులు క్యూ కడుతున్నారు. 500 మరియు 1000 లోపు ర్యాంకు విద్యార్థినీ విద్యార్థులు కూడా ఇక్కడ జాయిన్ అవడం గమనార్హం. ఇప్పటికే నర్సీపట్నంలో ని పాలిటెక్నిక్ ఉద్యోగులంతా ముమ్మర ప్రచారం చేపట్టిన సంగతి అందరికీ తెలిసిందే. ఇక్కడ చదువుతున్న మరియు చదివిన వారికి ఏ విధంగా ఉద్యోగాలు వచ్చాయి అనే విషయాన్ని మీడియా ద్వారా చాలా ఎక్కువ ప్రచారం చేపట్టారు. దీంతో సోమవారం నాడు సుమారు రెండు వందల మంది విద్యార్థినీ విద్యార్థులు జాయిన్ అయ్యేందుకు ఎగబడ్డారు. ఒకే రోజు రెండు వందల మంది జాయిన్ అయ్యేందుకు రావడం నర్సీపట్నం పాలిటెక్నిక్ లో ఇదే మొట్టమొదటి సారిగా చెప్పవచ్చును. పాలిటెక్నికల్ కోఆర్డినేటర్ జి వి రామచంద్ర రావు సీనియర్ లెక్చరర్ డాక్టర్ చిట్ల రాజు, స్థానిక ఏ ఎస్ డబ్ల్యూ అడిదెల బాబురావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆసరా...తోనే..దసరా..

## - త్వరలో మండలంలో వైభవంగా ర్యాలీలు

## - ఏర్పాట్లపై పై ఎమ్మెల్యేతో సమావేశమైన ఎంపీపీ దంపతులు రాజేశ్వరి చంద్రశేఖర్





విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : ఆసరా పథకం ద్వారానే మహిళలకు దసరా పండుగ కానుందని ఎంపిపి సుర్ల రాజేశ్వరి ఎరకన్నపాలెం ఉపసర్పంచ్ చంద్రశేఖర్ అన్నారు. విజయభాను ప్రతినిధితో ప్రత్యేకంగా వారు మాట్లాడారు. నర్సీపట్నం ఎమ్మెల్యే తో.. ఆసరా పథకానికి సంబంధించి గ్రామ సభలు ర్యాలీలు విషయమై సమావేశమైనట్లు తెలిపారు. త్వరలోనే మండలంలో ప్రతి గ్రామంలోనూ వైభవంగా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో దళారులు లేకుండా నేరుగా మహిళలు అకౌంట్లలోకి పథకాల సొమ్ము జమ అవ్వడం ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు.

ఇప్పటికే గ్రామ సర్పంచ్ ల తో సమావేశమైనట్లు, వారంతా సహకారం అందించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ, దత్తుడు పాల్గొన్నారు.

# భీమవరంలో అంతర్జాతీయ తెలుగు సంబరాలు




భీమవరం: వచ్చే ఏడాది జనవరి 6,7,8 తేదీల్లో అంతర్జాతీయ తెలుగు సంబరాలు పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జరగనున్నాయి. ఈ వేడుకలను వెస్ట్ బెర్రీ విద్యాలయ ప్రాంగణంలో ఆంధ్ర సారస్వత పరిషత్-భీమవరం ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నట్టు ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి రాయప్రోలు భగవాన్ వెల్లడించారు. తెలుగు సాహితీవేత్తలు, కళాకారులు, తెలుగు భాషా వికాస సంస్థల సమన్వయంతో తెలుగు భాషా వికాసానికి కృషి, తెలుగు భాషలోని వివిధ సాహితీ ప్రక్రియలపై లబ్ద ప్రతిష్టులతో చర్చలు జరుగుతాయని భగవాన్ తెలిపారు. దేశ విదేశాలనుంచి వివిధ తెలుగు సంస్థల ప్రతినిధులు ఈ సంబరాలలో పాల్గొంటారని చెప్పారు. కొవిడ్ నిబంధనలకు అనుగుణంగా ఈ సంబరాలను నిర్వహిస్తామన్నారు. ఈ సంబరాలకు గౌరవాధ్యక్షులుగా భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజులు వ్యవహరిస్తారని తెలిపారు. ఈ మేరకు నిర్వహించిన విలేకర్ల సమావేశంలో సంస్థ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గురు సహస్రావధాని డా.కడిమిళ్ల వరప్రసాద్, రెడ్డప్ప ధవెజి, మహేష్ వర్మ, కంతేటి వెంకట్రాజు, పొన్నపల్లి శ్రీరామరావు, మేడికొండ శ్రీనివాస్ చౌదరి, ఆరేటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## టీచర్స్ హెల్ప్ గ్రూప్ ఆధ్వర్యంలో విద్యార్థులకు

## పుస్తకాలు, స్టీలు, కంచాలు, గ్లాసులు పంపిణీ

భీమునిపట్నం : తగరపువలస కొండ పేట మునిసిపల్ ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థులకుటీచర్స్ హెల్ప్ గ్రూప్ గౌరవ సభ్యుల ఆర్థిక సహకారంతో స్టీలు కంచాలు ,గ్లాసులు , విద్యా సంబంధమైన పుస్తకాలు,కాపీరైటింగ్ బుక్స్,కలర్ పెయింట్స్,స్కేలు పెన్నులు పెన్సిలు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎవరెస్ట్ అధిరోహించిన రాజు హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హై స్కూల్ చైర్మన్ చిట్టి సింహాచలం ,గౌరవ అధ్యక్షులు కంటుభుక్త ముత్యాలరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొర్ని వెంకటరమణ వ్యవస్థాపక అధ్యక్షులు రామకృష్ణ , ప్రధాన కార్యదర్శి గరుగు శ్యామలంబ ,టీచర్స్ హెల్ప్ ఉపాధ్యక్షులు మానాపురపు రమాదేవి ,సీనియర్ ఉపాధ్యాయులు సుజాత కుమారి ,సి ఆర్ పి వంశీధర్ ,వాసుపల్లి మహేష్ , టీచర్ హెల్ప్ గ్రూప్ సభ్యులు, విద్యార్థి తల్లిదండ్రులు హాజరయ్యారు.

## సింగబబంద లో పశువైద్య శిబిరం

భీమునిపట్నం : భీమిలి మండలం సింగబబంద లో పశువైద్య శిబిరాన్ని జిల్లా పసుగణాబివృద్ధి సంఘం చైర్మన్ జెడ్పీటీ సి గాడు వెంకటప్పడు సోమవారం ప్రారంభించారు. అలాగే పశువులుకు ఏ వ్యాధులు శోక కుండా టీకాలు వేయించారు.

# పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ

## - నవంబరులో కొత్త ఓటర్ల జాబితా ప్రకటన - డిఆర్వో శ్రీనివాసమూర్తి



విశాఖపట్నం : నవంబరు 1వ తేదీన 2022 సంవత్సరానికి సంబంధించిన ఓటర్ల జాబితా ప్రకటించడం జరుగుతుందని డిఆర్వో శ్రీనివాసమూర్తి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...

పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో భాగంగా జిల్లాలో 38 పోలింగ్ కేంద్రాల లొకేషన్ లను మార్చడం జరిగిందని, 12 కేంద్రాలకు సంబంధించి భవనాల పేరు మార్చారని, కొత్తగా ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని వారికి వివరించారు.

ఈ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్, బిజెపి, సిపియం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి

### జివియంసి కార్పొరేటర్ కందుల నాగరాజు



విశాఖపట్నం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళాపక్షపాతి అని జీవీఎంసీ కార్పొరేటర్ కందుల నాగరాజు అన్నారు. సోమవారం వార్డు పరిధిలోని డ్వాక్రా మహిళ లతో వైఎస్సార్ ఆసరా పథకం వివరాల సమా చారం కోసం ఏర్పాటుచేసిన సమావేశానికి అయన హాజరై ఆసరా పథకం ద్వారా లబ్ధి పొందే మహిళలు తమ జీవనోపాధి పెంపొందించుకోగలరన్నారు. వైఎస్సార్ ఆసరా, చేయూత, సున్నా వడ్డీ రుణాల వంటి పథకాలతో నిజమైన మహిళా సాధికారతకు, ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం దారులు చూపుతోందని కొనియాడారు. ఆసరా, చేయూత కింద ప్రభుత్వం ఇచ్చే డబ్బును మహిళలు సుస్థిర జీవనోపాధి కోసం వినియోగించుకోవాలని కోరారు. సీ.ఓ ప్రభావతి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఆర్ పీ లు రాణి, పూర్ణ, వాగ్దేవిలు పాల్గొని లబ్దిపొందే విధానాలను తెలియచేసారు.అనంతరం వార్డులో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను కందుల నాగరాజు పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తిచేయాలని, నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దని కాంట్రాక్టర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో నారాయణ రెడ్డి,డాల్ఫిన్ శంకర్,పాడి రమేష్, కే.అప్పారావు, చిట్టమ్మ, హేమలత, నీలిమ, జానకి, అలేఖ్య, వాణి,కుమారి తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ ఆసరా పథకంపై అవగాహన



మాట్లాడుతున్న జెడ్పీటీసీ గిరిబాబు

గొలుగొండ : గొలుగొండ మండలం చోద్యం, కొత్త ఎల్లవరం గ్రామాల్లో వైయస్సార్ ఆసరా కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జడ్పీటీసీ సభ్యులు సుర్ల వెంకట గిరిబాబు, ఎంపిపి గజ్జల మణికుమారి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ...

ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్‌రెడ్డి ఆడపడుచులను ఆదుకోవాలని లక్ష్యంతో పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం ఎన్నికల నాటికి ఏంత వరకూ డ్వాక్రా రుణం అప్పు ఉంటుందో ఆ మొత్తాన్ని నాలుగు విడతలుగా ఇస్తామన్న హామీ మేరకు గత సంవత్సరం మొదటి విడత విడుదల చేయగా రెండో విడత ఈ నెల ఏడో తేదీ నుంచి డ్వాక్రా మహిళలు ఖాతాలో వేయడం జరుగు తుందని అమె అన్నారు. అనంతరం జెడ్పీ టీసీని సన్మా నించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సుర్ల బాబ్జి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ లెక్కల సత్య నారాయణ, వైస్ సర్పంచ్ నాటిరెడ్డి రమణ, శెట్టి బలిజ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బందల రాజు, గడంపాలెం సర్పంచ్ నల్లబెల్లి శ్రీను, సిపి నూకరాజు, విఒఎ వెంకటలక్ష్మి, సతీష్, ఏపిఎం గోవిందరావు, ఎల్లవరం సర్పంచ్ కోళ్ళ రాంబాబు, వైస్ సర్పంచ్ అల్లు సత్యవతి, కసిమి సర్పంచ్ జంప దేవి,వైస్ సర్పంచ్ గోరా నూకలమ్మ, ఎంపిటిసి దేముడు, సీసీ తల్లి బాబు పాల్గొన్నారు.

## పశువుల నుండి పంటలకు రక్షణ కల్పించండి

### భీంపోలు పంచాయతీ గ్రామస్తులు



అనంతగిరి : మండలంలోని భీంపోలు పంచాయతీ కి చెందిన గ్రామస్తులు ఈరోజు ఒక్కసారిగా మండల అధికారుల వద్దకు చేరుకున్నారు స్థానిక మండల తహసిల్దార్, ఎంపీడీవో, సబ్ ఇన్స్పెక్టర్, ఈ ఓ పి ఆర్ డి, వారిదగ్గరకు చేరుకొని పశువులు కాపల కాయలని మా పంట పొలాలను నాశనం అవకూడదు అని ఉద్దేశంతో వినతి పత్రం అందజేశారు అలాగే వారి గోడు అధికారులతో చెప్పుకున్నారు పూర్తి వివరాల్లోకి వెళ్ళగా భీంపోలు గ్రామ పంచాయతీ సరియాపల్లి, రెవెన్యూ గ్రామం వద్ద ఆయకట్టు దిగువలో భాగంలో ఉన్న 300 ఎకరాల నిరుపేద సన్నకారు రైతులు పొలం భూమి సాగు చేస్తూ జీవిస్తున్నారు.అలాగే నందకోట రెవెన్యూ లో 1200 ఎకరాలు మెట్ట భూమి సాగు చేస్తున్నామని తెలిపారు అక్కడ పండించే పంటలు వరి,జొన్నలు, రాగులు, కందులు, మినుములు, పె సలు,జీడిమామిడి,పంటలు పండిస్తు జీవన సాగిస్తున్నామని తెలిపారు అలాగే ఈ సంవత్సరం మా పంట పొలాలు వేసిన దగ్గర నుండి పశువులు కాపలా లేక విచ్చలవిడిగా మా యొక్క పంట పొలాలను పశువులు నాశనం చేస్తున్నాయని తెలిపారు.అలాగే ఎన్నో రోజుల నుండి పశువుల యజమానులకు కూడ ఎన్నిసార్లు విన్నవించుకున్నా మా గోడు వినబడలేదు మీకు ఇష్టం వచ్చిన వారి దగ్గర చెప్పుకోండి మీకు నచ్చినవి చేసుకొండి అంటూ దురుసుగా ప్రవర్తన చేస్తున్నారని అధికారులకు తెలిపారు.అలాగే మేము కష్టపడి పండించిన పంటలను పూర్తిగా నాశనం చేస్తున్నాయని పంట పొలాల నుండి మాకు రక్షణ కల్పించవలసిందిగా మండల అధికారులకు కోరారు అలాగే పశువుల యజమానులకు పశువుల కాపలా కాయవలసిందిగా సూచనలు ఇవ్వాలిఅంటూ అధికారుల దగ్గర తెలుపుకున్నారు మా సన్నకారు,చిన్నకారు రైతులుకు న్యాయం చేయవలసిందిగా పంచాయతీ పరిధి దగ్గర లో పశువుల దొడ్డి కూడా ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ ఎంపిటిసి అశోక్ కుమార్, వైస్ సర్పంచ్ మామిడి అప్పలకొండ, మాజీ సర్పంచ్ జన్ని చిన్నయ దొర, వైయస్సార్ యువజన నాయకులు జన్ని,సింహాద్రి దొర,వార్డు మెంబరు జన్ని, శ్రీనివాసరావు,గ్రామ పెద్దలు మాదల,కన్నయ్య,పల్లి, సింహాచలం, టంగుల, జమ్మరాజు తదితరులు పాల్గొన్నారు

మొదటి పేజీ తరువాయి

# రాష్ట్రంమీద పగబట్టినట్టుగా బాబు విష ప్రచారం



విశాఖపట్నం : . ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు, వాళ్ల పార్టీ ముఖ్యనేతలు సమావేశంలో ప్రభుత్వంతో పాటు ముఖ్య మంత్రి, మంత్రుల మీద అడ్డగోలుగా విమర్శలు చేశారు. తన కడుపు మంటను తీర్చుకునేందుకు అడ్డగోలుగా విమర్శలు చేస్తారా? రాష్ట్ర ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టి 151 సీట్లు ఇచ్చారు. అప్పటి నుంచే చంద్రబాబు రాష్ట్రంతో పాటు ప్రజల మీద పగపట్టినట్లు కనిపిస్తోంది. గతంలో నంద్యాల ఉప ఎన్నికల్లో కూడా అనేక సందర్భాల్లో సభలు, సమావేశాల్లో “నేను వేసిన రోడ్లు మీద మీరు నడుస్తున్నారనే” అహంభావంతో మాట్లాడిన మాటలు చూశాం. రాష్ట్రంలో చంద్రబాబు నియంతలా వ్యవహరించారు. అధికారం పోయింది, ప్రజలు ఆయన్ని ఓ మూల కూర్చోపెట్టారు. రాష్ట్రంలో జరిగిన అన్ని ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను చూశాక చంద్రబాబుకు అర్థం అయింది.

ప్రభుత్వం మీద ఏదో రకంగా విష ప్రచారం చేయాలనే ఉద్దేశంతో దేశంలో, ప్రపంచంలో ఎక్కడ ఏం జరిగినా, దానికి వైయస్సార్ సీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, పార్టీ నేతలు, మంత్రులు కారణమనేలా మాట్లాడటం చూస్తున్నాం. ఏది జరిగినా..దానికి ప్రభుత్వం కారణం అన్నట్లుగా ప్రభుత్వంపైన, ముఖ్యమంత్రిగారు, మంత్రులు మీద ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్న తెలుగుదేశం పార్టీ నేతలపై చర్యలు తీసుకోవాలని డిజీపీ ని డిమాండ్ చేస్తున్నాం. నిత్యం టీడీపీ పని ఏంటంటే.. రాష్ట్ర ప్రభుత్వం తాలుకా పెద్దలపై ఏ అభాండం వేయాలి, ఎక్కడ శవ రాజకీయాలు చేయాలి, తమ రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్రం ఏమైపోయినా పర్వలేదు.. రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను ఏవిధంగా దెబ్బతీయాలనే ఉద్దేశంతో అడ్డగోలు విమర్శలు, ఆరోపణలు చేస్తున్నారు.

-హెరిటేజ్ వాహనాల్లో ఎర్ర చందనం తరలించిన చరిత్ర ఎవరిది? స్మగ్లింగ్‌లు, గంజాయి మాఫియా, ల్యాండ్ మాఫియా కలిగిన నేర చరిత్ర ఉన్నవాళ్లను చంద్రబాబు తన చంకలో పెట్టుకుని ప్రభుత్వంపై విమర్శలు చేయడమా? వారికి ప్రభుత్వానికి విమర్శించే హక్కు లేదు.తిరుపతి రైల్వేస్టేషన్‌లో జేబులు కొట్టేవ్యక్తి ఒకరు ఉండేవాళ్లని గతంలో నాదేండ్ల భాస్కరరావు చెప్పేవాళ్లు. అలాంటి వ్యక్తిని కరకట్ట దగ్గర నివాసం ఉంటున్న వ్యక్తితో పోల్చితే ఊరుకుంటారా? రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఈ రాష్ట్రంలో ఉండేందుకు ఇష్టపడటంలేదు. కనీసం ఆయనకు ఇక్కడ ఆధార్ కార్డు అయినా ఉందా? ఉండేది హైదరాబాద్‌లో వ్యాపారాలు అక్కడే. ఎన్నికలు ఇక్కడ జరిగితే సమీక్షలేమో అక్కడ నుంచా? వారి గురించి ఏమనుకుంటున్నారనే ఇంగిత జ్ఞానం లేకుండా చంద్రబాబు ఏదిపడితే అది మాట్లాడటం సరికాదు..ఇవాళ మళ్లీ వైజాగ్ వీరప్పన్ మాట్లాడాడు. రాష్ట్ర ప్రభుత్వం మీద, విశాఖపట్నానికి సంబంధించి భూములు మీద మాట్లాడాడు. దాదాపు 20 ఏళ్ళు మంత్రిగా పనిచేసిన ఆయన విశాఖకు, ఉత్తరాంధ్రకు ఏమైనా చేశారా? టీడీపీ హయాంలో మంత్రిగా పనిచేసిన వీరప్పన్ ఏం చేశారో చెబితే బాగుంటుంది.మా గుండెల మీద చేయి వేసుకుంటే లబ్‌డబ్ మంటుంది. అదే అయ్యన్నపాత్రుడు తన గుండె మీద చేయి వేసుకుంటే పెగ్గు.. పెగ్గు అంటూ ఉంటుంది. అదే పనిగా తాగుతూ... ఇష్టం వచ్చినట్లు ముఖ్యమంత్రిని, మంత్రులను తిడతాడు. ఇవాళ మళ్లీ కూర్చుని నీతి వ్యాఖ్యాలు చెప్పడమా? గతంలో ఆయన మీద కాస్తో, కూస్తో గౌరవం ఉండేది. మీ రాజకీయ అవసరాల కోసం మీ సోదరుడిని పాలేరుగా వాడుకున్నావ్. నువ్వా మామీద విమర్శలు చేసేది.విశాఖపట్నంలోని ప్రభుత్వ భూములను తాకట్టు పెట్టేస్తున్నారని గగ్గోలు పెట్టడమా? చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ని భూములు అమ్మారో చెప్పాలి. కరోనా సమయంలో ప్రభుత్వానికి ఆదాయం పడిపోయినా... ప్రజల్ని ఆదుకోవాలనే తపనతో కరోనా లాంటి కష్టకాలంలో కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు లక్షా పదివేల కోట్ల రూపాయలను ప్రజలకు నేరుగా వారి ఖాతాల్లోకే జమచేసి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారు. అయినా ప్రతిపక్షం ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదు. కరోనా కష్టకాలంలో ..ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో తప్పని స్థితిలో కొన్ని నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. రూపాయికో, బేడకో కోట్లాది రూపాయిల భూములను అమ్మలేదే? కష్టం వచ్చినప్పుడు, ఇబ్బంది వచ్చినప్పుడు మనకున్న వనరుల్ని ఉపయోగించు కోవడం జరుగుతుంది. ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయమైనా ప్రజల అభివృద్ధి కోసమే.ఎంపీ విజయసాయి రెడ్డి గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు ఉందా? మేము అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని వందల ఎకరాల భూములను కాపాడాం. 2015లో అతిపెద్ద ల్యాండ్ స్కామ్ జరిగింది టీడీపీ హయాంలో కాదా? తప్పులు మీరు చేసి... నెపాన్ని మా మీద వేయాలని చూస్తారా?

-గత ఎన్నికల్లో చంద్రబాబును జాకీల పెట్టి లేపినా.. 23సీట్లు వచ్చాయి. ఇలాంటి వ్యక్తులు విశాఖ, ఉత్తరాంధ్ర ప్రాంతం గురించి మాట్లాడే అర్హత ఉందా? విశాఖ రైల్వే జోన్ గురించి మీ హయాంలో ఏం చేశారురు? బుర్ర పనిచేయక, తాగింది దిగకో ప్రభుత్వంపై విమర్శలా?.రాష్ట్ర ప్రభుత్వం మీద, ముఖ్యమంత్రిగారిమీద, వైయస్సార్ సీపీ నేతలపై ఆరోపణలు, విమర్శలు చేసే నైతిక హక్కు తెలుగుదేశం పార్టీకి లేదు. వారానికి ఒకసారి చంద్రబాబునాయుడు మీడియాలో కనిపిస్తే, మిగతా టీడీపీ నేతలు కనిపించకుండా ఉండటం చూస్తే వారంతా హెరాయిన్ తీసుకుని నిద్రపోతున్నారేమో. -మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిగారు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అంతే కానీ దేశంలో ఎక్కడో ఏదో జరిగితే దాన్ని ప్రభుత్వానికి, వైయస్సార్ సీపీ నేతలకు ముడిపెట్టడం సరికాదు.

# నాడు-నేడు పనులు వేగవంతం చేయాలి


## జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున



విశాఖపట్నం : జిల్లాలో చేపట్టిన నాడు నేడు పనులను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆసుపత్రులు పీహెచ్సీల విలేజ్ రెవెన్యూ సెంటర్లు గ్రామ సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు అంగన్ వాడి కేంద్రాల నిర్మాణాల పురోగతిని గూర్చి క్షుణ్ణంగా సమీక్షించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే గుర్తించి అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. వివాదాలు, కోర్టు స్టేల పై ప్రత్యేక దృష్టి పెట్టి యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశించారు. స్థల సమస్య పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్లు, ఎం ఆర్ ఓ లు చర్యలు తీసుకోవాలన్నారు.

గ్రామాలలో నిర్మాణ పనులను ఒకరికే ఇవ్వకుండా వి కేంద్రీకరించాలని చెప్పారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను కూడా వేగంగా పూర్తి చేయాలన్నారు నిర్దేశించిన లక్ష్యాలను నవంబరులో పూర్తి చేసేలా ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి అరుణ్ బాబు జిల్లా పరిషత్ సీఈఓ నాగార్జున, డి.పి.ఓ. కృష్ణ కుమారి డ్వామా పిడి సందీప్, పంచాయతీరాజ్ ఏపిఎమ్ ఐసి ఈఈ నాయుడు, పంచాయితీరాజ్, ఆర్.డబ్ల్యుఎస్. తదితర శాఖల ఇంజనీర్లు పాల్గొన్నారు.

## విశాఖ శారదాపీఠాన్ని సందర్శించిన మంత్రి వెల్లంపల్లి



విశాఖపట్నం : దేవాదాయశాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ సోమవారం విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించారు. రాజశ్యామల అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి ఆశీస్సులు అందుకున్నారు. దసరా సందర్భంగా విజయవాడ కనకదుర్గ అమ్మవారి దర్శించుకోవాలని, శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనాలని పీఠాధిపతులను ఆహ్వానించారు. మంత్రి వెంట ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, మల్లాది విష్ణు, మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు తదితరులు ఉన్నారు.

# నేడు డ్రై డే పాటించండి

## - జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి.సృజన



విశాఖపట్నం :- నేడు మంగళవారం "డ్రై డే" పాటించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన సోమవారం ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అందులో భాగంగా సీజనల్ వ్యాధులు అయిన డెంగ్యూ, మలేరియాతో పాటు అంటువ్యాధులు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని నగర ప్రజలకు సూచించారు. ఇంటి పరిసరాలలో కొబ్బరి బోండాలు, టైర్లు, ప్లాస్టిక్ సీసాలు వంటివి ఉంచరాదని, పూల కుండీలులో, ఫ్రిడ్జ్ వెనుక భాగంలో ట్రేలో ఉన్న నీరు ఎప్పటికప్పుడు తొలగించాలని, త్రాగునీరుపై మూతలు ఉంచాలని సూచించారు. ఇంట్లోనూ, పరిసరాలు పొడిగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధులు అయిన మలేరియా, డెంగ్యూ వ్యాధులు వ్యాపించకుండా దోమ తెరలు వాడాలని కమిషనర్ తెలిపారు. ఈ "డ్రై డే" కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, మలేరియా సిబ్బంది, వార్డు ప్రత్యేక అధికారులు, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు మొదలగు వారందరినీ పాల్గొనేటట్లు చేసి "డ్రై డే" కార్యక్రమం విజయవంతం అయ్యేటట్లు చేయాలని జోనల్ కమిషనర్లను ఆదేశించారు. ప్రతీ ఇంటికి అతికించబడిన స్టిక్కర్లపై మలేరియా సిబ్బంది సంతకం చేసి, సందర్శించినట్లు ఇంటి నివాసితులచే సంతకం చేయించాలని ఆదేశించారు. ఈ మూడునెలల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఇంటికి అతికిన స్టిక్కర్లను ఇంటి యజమానులు తొలగించకుండా జివిఎంసి సిబ్బందికి సహకరించాలని కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## త్వరలోనే ఏపీలో ఆర్గానిక్ ఫార్మింగ్ పాలసీని తీసుకొస్తాం


### మంత్రి కన్నబాబు

అమరావతి: ఏపీలో త్వరలో ఆర్గానిక్ ఫార్మింగ్ పాలసీని తీసుకొస్తామని మంత్రి కన్నబాబు తెలిపారు. సేంద్రియ వ్యవసాయ విధానాన్ని మరింత విస్తృతం చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో స్పష్టమైన ప్రణాళికలు చేస్తున్నాం అన్నారు. ఎఫ్‌పీఓలు, ఎన్‌జీఓలు, అధికారులు, శాస్త్రవేత్తలతో మంత్రి కన్నబాబు సోమవారం అమరావతి ఏపీఐఐసీ బిల్డింగ్‌లో సమావేశం నిర్వహించారు. రైతులు, ఎఫ్‌పీఓలు, ఎన్‌జీఓల నుంచి సేంద్రియ వ్యవసాయపు అనుభవాలు, సలహాలను మంత్రి కన్నబాబు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ.. "రైతులకు రెట్టింపు ఆదాయంతో పాటు నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు ప్రజలకు చేరేలా సీఎం జగన్ చర్యలు తీసుకుంటున్నారు. ఆర్బీకే కేంద్రంగా సేంద్రియ వ్యవసాయ విధానాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. సీఎం ఆదేశాల మేరకు ప్రకృతి వ్యవసాయానికి సహాయంగా రెండు దశల్లో 5,000 కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాం" అన్నారు. పొలంబడి ద్వారా వ్యవసాయ, ఉద్యాన వన వర్సిటీలు.. రైతులకు ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులను చైతన్య పరచాలి. ఉత్పత్తులు తగ్గకుండా రసాయనాలు, పురుగు మందులను తగ్గిస్తూ, క్రమేపి వాటి వినియోగాన్ని కనీస స్థాయికి తీసుకురావాలి. సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ విధానాలను విస్తృతంగా ప్రచారం చేస్తూ భావితరాలకు ఆరోగ్యకరమైన వ్యవసాయాన్ని అలవాటు చేయాలి" అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న రైతులు, ఎఫ్‌పీఓలు, ఎన్‌జీఓలు సర్టిఫికేషన్, శిక్షణ, పనిముట్ల పంపిణి, మార్కెటింగ్ సౌకర్యాలు, ఆర్గానిక్ ఉత్పత్తులపై విస్తృత ప్రచారం, రైతులకు కసాయాలు, ఘన జీవామృతం అందుబాటులో ఉంచడం వంటి అంశాలపై సలహాలిచారు.

# దేశంలోనే ప్రత్యేకత కలిగిన దేవాలయం అరసవల్లి

### - టెంపుల్ టూర్ లో భాగంగా పూర్తిగా అభివృద్ధి చేస్తాము
### - సూర్యనారాయణ స్వామి వారిని దర్శించుకున్న మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



శ్రీకాకుళం : అరసవల్లి శ్రీ శ్రీ శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సోమవారం సాయంత్రం దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ అధికారులు మంత్రికి ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. భక్తి శ్రద్ధలతో స్వామి వారికి మంత్రి పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనాలు పలికి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ ఈఓ సూర్య ప్రకాష్ మంత్రిని సన్మానించి సూర్యనారాయణ స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ భారతదేశంలోని ప్రముఖ దేవాలయాల్లో అరసవిల్లి సూర్యనారాయణ స్వామి వారి దేవాలయానికి ప్రత్యేకత ఉందన్నారు.

ఇంతటి విశిష్టత కలిగిన దేవాలయాలు ప్రతి జిల్లాలో ఉండటం మన అదృష్టమన్నారు. సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని టెంపుల్ టూరిజంలో భాగంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రసాద్ స్కీమ్ లో భాగంగా సింహాచలం లో కూడా త్వరలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఉత్తరాంధ్ర సర్క్యూట్ లోని శ్రీకూర్మం, అరసవిల్లి దేవాలయాలతో పాటు మిగిలిన దేవాలయాల్లో కూడా అభివృద్ధి చేస్తామని అన్నారు.

క్రీడలకు సంబంధించి నేషనల్ , ఒలంపిక్స్ లో పాల్గొన్న క్రీడాకారులు శ్రీకాకుళం జిల్లాలో ఉన్నారని అన్నారు. శ్రీకాకుళం స్టేడియం అసంపూర్ణంగా నిలిచిపోయిందని.. పీపీపీ పద్ధతిలో లేదా ప్రభుత్వ ఆధీనంలోనే స్టేడియం ను నిర్మిస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా దేవదాయ ధర్మదాయ శాఖ సహాయ కమిషనర్ టి. అన్నపూర్ణ, ఆర్.డి.ఓ శ్రీ కిషోర్, తహశీల్దార్ వెంకట్రావు, డిప్యూటీ తహశీల్దార్ సతీష్, పోలీస్ సిబ్బంది, సూపరిటెండెంట్ బి.ఎస్ .చక్రవర్తి, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.





శ్రీకాకుళం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా నియమితులైన పిరియా విజయలక్ష్మి సాయిరాజ్ ను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు రెవిన్యూ శాఖామంత్రి ధర్మాన కృష్ణదాసు సమక్షంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ వెల్ఫేర్ అండ్ డెవలెప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పేడాడ తిలక్, విశాఖపట్నం పార్లమెంటరీ లీగల్ సెల్ అద్యక్షుడు కరణం కృష్ణ పాల్గొన్నారు.

# అక్రమ మద్యం పై చర్యలు తీసుకోవాలి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ




విశాఖపట్నం : రాష్ట్రంలో అక్రమ మద్యం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ జిల్లా కలెక్టర్లు ఎస్పీలను ఆదేశించారు. సోమవారం ఆయన డీజీపీ గౌతమ్ సవాంగ్ తో కలసి అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లు ఎస్.పి.లు ఎక్సైజ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అంతేకాకుండా రాష్ట్రంలో మద్యం వాడకాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. దిశ యాప్ వాడకాన్ని విస్తృత పరచాలని గంజాయి వంటి వాటిపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. విశాఖపట్నం నుంచి జిల్లా కలెక్టర్ ఏ. మల్లికార్జున వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ గ్రామ సచివాలయ స్థాయిలో దిశా యాప్ పట్ల అందరికీ అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. పోలీసు, ఎక్సైజు, అటవీ శాఖ అధికారులతో కలసి జిల్లాలోని ఏజెన్సీ ఏరియాలో గంజాయి అక్రమ రవాణా పై దాడులు చేయడం, కేసులు పెట్టడం, సాగును గుర్తించి ధ్వంసం చేయడం మొదలైన చర్యలు చేపట్టామని చెప్పారు. పోలీసు సూపరింటెండెంట్ మాట్లాడుతూ అక్రమ మద్యాన్ని తయారు చేస్తున్న, విక్రయిస్తున్న వారిపై కేసులు పెట్టడం, నల్ల బెల్లాన్ని, బెల్లపు ఊటను గుర్తించి ధ్వంసం చేస్తున్నట్లు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్సో విశాఖపట్నం నుండి ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎస్.వి.వి. ఎన్. బాబ్జి రావు, అడిషనల్ ఎస్పీ సతీష్ కుమార్ పాల్గొన్నారు.



# గులాబ్ తుఫాన్ నష్ట నివారణ చర్యలు చేపట్టాలి

## - కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన కె.కె.రాజు



సీతమ్మధార :గులాబ్ తుఫాన్ కారణంగా విశాఖ ఉత్తర నియోజకవర్గంలో వివిధ వార్డుల్లో దెబ్బతిన్న ఇళ్ళు,రోడ్లు, డ్రైనేజీ,రక్షణ గోడలు మరియు ఇతర సమస్యలను వెంటనే మరమ్మత్తులు చేపట్టే విధముగా చర్యలు తీసుకోవాలని కోరుతూ విశాఖ జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున కి విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు సోమవారం వినతిపత్రం సమర్పించారు.ఈ లేఖలో తుఫాన్ కారణంగా వార్డులు వారిగా దెబ్బతిన్న వాటి వివరాలు చేపట్టవలసిన పనులు పొందుపరిచారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com